# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 04 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 270 | పేజీలు 09 | వెల : 6/-


## స్కూల్ ఫీజులకు సరికొత్త భాష్యం చెబుతున్న హయత్‌నగర్ భాష్యం బబుల్స్...



- టాయిలెట్స్‌కు వెళ్తారు అంటూ విద్యార్థులకు మంచినీరు దూరం..
- 2024 -2025 విద్యా సంవత్సరం ఫీజుల్లో 25 శాతం ముందుగానే చెల్లించాలంటూ మెసేజ్‌లు..
- సీబీఎస్ఈ పేరుతో తరగతులు నిర్వహణ..
- స్కూల్ గ్రౌండ్ అభివృద్ధికంటూ ప్రతి విద్యార్థి వద్ద రూ.4 వేల వసూలు..
- సకాలంలో ఫీజులు చెల్లించడం లేదంటూ విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు
- ఫీజులు తగ్గించాలంటూ ఆందోళనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు

7లో..

# సంగారెడ్డి ఫ్యాక్టరీలో పేలిన రియాక్టర్...

## ఏడుగురు కార్మికుల మృతి

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం.. చందాపూర్ గ్రామంలో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఎస్‌బీ ఆర్గానిక్ ఫ్యాక్టరీలో భారీ శబ్దంతో రియాక్టర్ పేలింది. పేలుడు ధాటికి కంపెనీలో పనిచేసే మేనేజర్ రవితోపాటు ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రియాక్టర్ పేలుడుతో కార్మికులు వందల మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాక సిబ్బంది ఫైరింజన్లతో మంటల్ని ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. దుర్ఘటన జరిగిన సమయంలో కంపెనీలో 50 మంది కార్మికులు పని చేస్తున్నారు. మంటల్లో చిక్కుకున్న బాధితులు కాపాడాలంటూ ఆర్తనాదాలు చేస్తున్నారు. అయితే ఒక రియాక్టర్ నుంచి మరో రియాక్టర్‌కు మంటలు వ్యాపించాయి.దీంతో ఇంకో రియాక్టర్ పేలితే ప్రమాదం మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు పరిశ్రమ పరిసరాల నుంచి ప్రజల్ని ఖాళీ చేయిస్తున్నారు. గాయపడిన క్షతగాత్రుల్ని సిబ్బంది అత్యవసర చికిత్స కోసం సంగారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలిస్తున్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

ఎస్‌బీ ఆర్గానిక్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వెంటనే ఘటన స్థలానికి వెళ్ళి సహాయక చర్యలను పర్యవేక్షించవల్సిందిగా ఫైర్ సర్వీసెస్ డి.జి. నాగిరెడ్డిని ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. పరిశ్రమ ప్రమాదంపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందజేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.



### మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే హరీష్ రావు సానుభూతి

సంగారెడ్డి పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతి చెందిన ఘటనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# ట్యాంకర్లు ఫ్రీగా ఇవ్వాలి



- పల్లెలు, పట్నాలు తాగునీటికి తండ్లాడుతున్నయ్
- ప్రభుత్వ నీటి నిర్వహణ వైఫల్యం వల్లే ఈ కొరత
- హైదరాబాద్ ప్రజలపై పగబట్టినవా రేవంత్?
- కేసీఆర్ అంటే నీళ్లు.. కాంగ్రెస్ అంటే కన్నీళ్లు
- అనర్హతపై సుప్రీంకైనా వెళతాం : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి నిర్వహణ వైఫల్యంతో సాగునీరు, తాగునీటి కొరత ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. పల్లెలు తాగునీటికి తండ్లాడుతున్నాయని, పట్టణాల్లో గొంతెండుతున్నదని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల నీటి ట్యాంకర్లను వాడాల్సి వస్తున్నందున, ప్రభుత్వమే ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం గారూ.. హైదరాబాద్ ప్రజలు మీకు ఓటు వెయ్యలేదు. ఆ విషయం మీకూ తెలుసు. అందుకే హైదరాబాద్ ప్రజలపై పగబట్టినవా? ట్యాంకర్లు బుక్ చేసిన 12 గంటల్లో తాగునీటి అందిస్తున్నామని, అయినా తమను అభినందిస్తలేరని అంటున్నవ్. అసలు ట్యాంకర్లు కొనాల్సిన దుస్థితి ఎందుకు వస్తున్నది? జలమండలిలో మార్చిలో 1.30 లక్షల ట్యాంకర్లు బుక్ అయ్యాయి. ఇంకా ప్రైవేటు ట్యాంకర్లు లక్ష దాటాయి. ఈ ట్యాంకర్లకు డబ్బులు ఎవరు కడుతారు? వాటర్ ట్యాంకర్లు ఉచితంగా ప్రజలకు అందజేయాలి. మేం 20 వేల లీటర్ల నీటిని ఉచితంగా సరఫరా చేస్తే, వాటికి ఇప్పుడు బిల్లులు పంపుతున్నారు. ప్రభుత్వం ముందుకొచ్చి ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని సీఎంను కేటీఆర్ డిమాండ్ చేశారు. అవసరమైతే జలమండలి వద్ద ధర్నాలు చేస్తామని ప్రకటించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో కావాల్సినంత నీరు అందుబాటులో ఉన్నా, సరైన నిర్వహణ లేకపోవటంతో పంటలు ఎండిపోయాయని, నీటి కోసం యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్‌పై

మిగతా 9లో..

# తప్పుచేసిన వారిని జైలుకు పంపుతాం

- బీజేపీ ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదు?
- ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్నది ఎంతటి పెద్దవారైనా వదిలిపెట్టం
- నీటిపారుదల, విద్యుత్ శాఖల్లో అవినీతిపై నిగ్గు తేలుస్తాం మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఇండియన్ టెలికం యాక్ట్‌పై కేంద్రానికి పూర్తి అధికారం ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసును సుమోటోగా స్వీకరించొచ్చు. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ కేసును ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదు? ఆ పార్టీ నేతలు అవగాహన రాహిత్యంతో ప్రత్యక్షంగా కాంగ్రెస్‌పై అడ్డగోలు ఆరోపణలు చేస్తూ..పరోక్షంగా బీఆర్ఎస్‌కు సహకరిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న వారు ఎంతటి పెద్దమనుషులైనా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఈ విషయంలో చట్టం తనపని తాను చేసుకుని పోతోంది'అని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులు స్పష్టం చేశారు. తుక్కుగూడలో ఈ నెల 6న కాంగ్రెస్ నిర్వహించ తలపెట్టిన జనజాతర మహా సభ ఏర్పాట్లను బుధవారం వారు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పూర్తి వివరాలు వారి మాటల్లోనే...బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా వ్యవహరించింది. మా ఫోన్లు కూడా ట్యాప్ చేసింది. వీటిని అడ్డం పెట్టుకొని అక్రమ వసూళ్లకు పాల్పడింది. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్నవారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం ఖాయం. ప్రాజెక్టులు, విద్యుత్ కొనుగోళ్లు పేరుతో తిన్న కమీషన్లు కక్కిస్తాం. ధరణి ఫోర్టల్‌ను అడ్డుపెట్టుకొని వారు కొల్లగొట్టిన ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, వక్ఫ్, సీలింగ్ భూములను వెనక్కి తీసుకుంటాం. ఆర్థిక దోపిడికి పాల్పడిన వారికి జైలుకు పంపిస్తాం. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. మీరు మా తాట తీయడం కాదు.. ప్రజలే మీ తాట తీస్తారు అని హెచ్చరించారు.



### కర్రుకాల్చి వాత పెట్టినా సిగ్గురాలే

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..కరువొచ్చిందని బీఆర్ఎస్ నేతలు పదేపదే ప్రచారం చేస్తున్నారు. కరువుకు కాంగ్రెస్‌కు సంబంధం ఏమిటీ? కాంగ్రెస్ డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చింది. నాటి నుంచి నేటి వరకు వర్షపు చినుకు కురవలేదు. వర్షాకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఈ ఏడాది 56 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని సెప్టెంబర్ 5న త్రిసభ్య కమిటీ ప్రకటించింది. ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వాడుకోవాలని కేఆర్ఎంబీ కమిటీ ముందే హెచ్చరించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. బీఆర్ఎస్ పాలనలో కరువొస్తే...కాంగ్రెస్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తుంది. ప్రజలు తెలివైనవారు. ఎవరు ఏమిటో వారికి తెలుసు. ఇప్పటికే ఒకసారి కర్రుకాల్చి వాతపెట్టారు. అయినా సిగ్గురాలే. మళ్లీ వారికి వాతపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

### జనజాతరకు భారీగా తరలిరావాలి

అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇదే తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించింది. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది. ఇదే స్ఫూర్తితో

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-04-2024


## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కురుమ యువ చైతన్య సమితి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దండు శ్రీకాంత్ కురుమ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 97వ జయంతి వేడుకలు నిజామాబాద్ నగరంలోని హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో నిర్వహించారు. కురుమ యువ చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు దండు శ్రీకాంత్ కురుమ మాట్లాడుతూ గడిల పాలనపై గర్జించి రజాకార్ల వెన్నులో వణుకు పుట్టించిన పోరాట యోధుడు, తెలంగాణ విముక్తి పోరాటంలో రజాకార్లకు ఎదురొడ్డి తుపాకీ తూటాలకు సమిధ గా మారిన మహనీయుడు దొడ్డి కొమరయ్య కురుమ అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి జిల్లా వైస్ ప్రెసిడెంట్ సాయి ప్రవీణ్ కురుమ, కురుమ యువ చైతన్య సమితి నాయకులు యాదల నరేశ్ కురుమ, మాసూరి సంతోష్ కురుమ, అట్కోరి రాజ్ కుమార్ కురుమ, కురుమ సురేష్ కురుమ, తోడెల నవీన్ కురుమ, దండు సురేష్ కురుమ, పూజారి వరుణ్ కురుమ, విఠల్ కురుమ, కామర్తి సాయిరం కురుమ, కామర్స్ బబ్లూ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ**

**పర్యవేక్షించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





పార్లమెంటు సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసి హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సి ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్ పై పారదర్శకంగా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను ప్రతినిధులకు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే జిల్లాలోని ఆర్మూర్, బోధన్, బాల్కొండ, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాన్సువాడ శాసనసభ నియోజకవర్గాలకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, ఆయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రతా నడుమ వాటిని భద్రపరుస్తామని కలెక్టర్ తెలిపారు. ఆరు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 1550 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రిజర్వ్ లో ఉంచడం కోసం కేటాయిస్తున్నామని, 40 శాతం వి.వి.ప్యాట్ లను రిజర్వ్ లో ఉంచేలా అదనంగా కేటాయిస్తున్నామని అన్నారు. బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్ కు కూడా నిజామాబాద్ జిల్లా నుంచే ఈవీఎంలు కేటాయించడం జరుగుతుందన్నారు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల నాటికి జిల్లాలోని ఆరు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 1549 పోలింగ్ కేంద్రాలే ఉండగా, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రస్తుతం బాల్కొండ సెగ్మెంట్లో అదనంగా మరో ఆక్సిలియరీ ఆగ్జిలరీ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల సంఖ్యకు అనుగుణంగా మరో 25 శాతం అదనంగా లెక్కిస్తూ 217 పోలింగ్ కేంద్రాలు కలిగి ఉన్న ఆర్మూర్ అసెంబ్లీ సెగ్మెంట్ కు 271 బ్యాలెట్ యూనిట్లు, అంతే సంఖ్యలో కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా లెక్కిస్తూ 303 వి.వి.ప్యాట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా 246 పోలింగ్ కేంద్రాలు కలిగిన బోధన్ సెగ్మెంట్ కు 307 చొప్పున బీ.యూ, సీ.యూలు, 344 వివి.ప్యాట్లు, 258 పోలింగ్ స్టేషన్లు కలిగిన బాన్సువాడ నియోజకవర్గానికి 322 చొప్పున బీ.యూ, సీ.యూలు, 361 వివి.ప్యాట్లు, 289 పోలింగ్ కేంద్రాలు కలిగి ఉన్న నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్ కు 361 చొప్పున బీ.యూ, సీ.యూలు, 404 వివి.ప్యాట్లు, 293 పోలింగ్ కేంద్రాలు గల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి 366 చొప్పున బీ.యూ, సీ.యూలు, 410 వివి.ప్యాట్లు, 247 పోలింగ్ కేంద్రాలు కలిగిన బాల్కొండ శాసనసభ నియోజకవర్గానికి 308 చొప్పున బీ.యూ, సీ.యూలు, 345 వివి.ప్యాట్లను ర్యాండమైజేషన్ జాబితా ప్రకారంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండ పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చేపడుతున్నామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల వడ్లకొనుగోలు కేంద్రాలను, జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఆకస్మికంగ తనిఖీ చేశారు. ఈ సందర్భముగా కల్లెడి వడ్ల కొనుగోలు కేంద్రములో ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, షామినాలు, మంచినీటివసతి, కల్పించాలని, గోనె సంచుల యిబ్బంది కలుగకుండా చూడాలని, అధికారులకు సూచించారు. అలాగే రైతులు 17% తేమ కలిగిన నాన్యమైన వడ్లు కొనుగోలు కేంద్రాలకు తరలించి, ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరపొందాలని అన్నారు. ఈ కార్యక్రమములో డి సి ఓ శ్రీనివాసరావు, డిసి పాపయ్య, ఆర్మూర్ క్లస్టర్ సత్యనారాయణ,.మానిటర్ ఆఫీసర్ రవీందర్ సింగ్, మాక్లూర్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు బూరోళ్ల అశోక్,డైరెక్టర్ గంగారాం, కార్యదర్శి సంతోష్, రైతులు యున్నారు.

## ముల్లంగిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల ముల్లంగిలో వడ్లకొనుగోలు కేంద్రాన్ని బుధవారం, మాక్లూర్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు బూరోళ్ల అశోక్, కొంబరకాయకొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ, దళారులకు వడ్లు తూకం వేయకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్లకొనుగోలు కేంద్రాలలో,తూకం వేసి,ప్రభుత్వం అందించే మద్ధతుధర పొందాలని అన్నారు. కార్యక్రమములో ఈయనతోపాతో స్థానిక మాజీ, సొసైటీ డైరెక్టర్లు, గ్రామపెద్దలు,, గ్రామపంచాయతీ కారోబార్ బాల్ కిషన్,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీలో చేరిన కార్పొరేటర్ సాయి వర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ సాదుల సాయి వర్ధన్ భారతీయ జనతా పార్టీలో చేరారు. గతంలో ఆయన భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే అప్పటి పరిస్థితులు దృష్ట్యా ఆయన బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఆయన భారతీయ జనతా పార్టీ ఐన సొంతగూటికి చేరుకున్నారు. ఇందులో భాగంగా ఆయనతో పాటు సుమారు 20 మందిని భారతీయ జనతా పార్టీలో చేర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్త వారిని పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, కార్పొరేటర్ స్రవంతి రెడ్డి, మాస్టర్ శంకర్, పోతన్కర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టన విగ్రహాలకు సుగంధ ద్రావ్యాలతో అభిషేకాలు.. ధాన్యాధివాసం

**ముత్తైదువలచే సామూహిక కుంకుమార్చన**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రములో.శ్రీ సీతారామాంజనేయ లక్ష్మణ స్వామి దేవతల విగ్రహ ప్రతిష్టన సందర్భముగా బుధవారం వేదంపండితుల చేత,ఉదయం నుండి ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 8గంటల నుండి శాంతిపాఠము, గణపతిపూజ, కర్మణ, పుణ్య హావాచనము, జపాను స్థానములు,మంటప స్థాపిత దేవతల ప్రాతః కాల పూజలు, మూలమంత్రసహిత ఆవహిత దేవతల హవనము, జపాంగహవనము. యంత్ర విగ్రహ అభిషేక సహిత దాన్యాధివాసము, అదివాసాంగ హెూమము, నిరాజనము మంత్రపుష్ప ము, తీర్థప్రసాద వితరణ గావించారు. అలాగే సాయంత్రం గం 6-05 ని గంటలనుండి సాయం కాల ఆవాహిత దేవతా ప్రదోశకాల పూజలు,అదివాస హెూమాలు, జపహెూమాలు,యంత్ర, విగ్రహములకు, ఫలం, పుష్ప, హిరణ్య,వస్త్ర, శయ్యాధి వాసలు,స్త్రీముతైదువలిచే సామూహిక కుంకుమార్చన, నీరాజనం, మంత్రపుష్పము, వేదస్వస్తి తీర్థప్రసాధ వితరణ భక్తులకు వేదపండితులు అందజేశారు. ఈ కార్యక్రమములో అర్బన్ మాజీ ఎమ్మెల్లె బిగాల గణేష్ గుప్త, ముఖ్య అథితులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సురేందర్ రావు, అధిక సంఖ్యలో మహిళ మణులు, యువత, రామాలయ కమిటి, విడిసి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## దుర్గానగర్ కింది తాండాలో పంచయతన ఆంజనేయస్వామీ విగ్రహప్రతిష్టాపన

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల దుర్గానగర్ కింది తాండా గ్రామంలో, బుధవారం (03 04 2024) దాతల సహాయంతో, నూతనంగా నిర్మించిన ఆంజనేయ ఆలయంలో పంచయతన ఆంజనేయ విగ్రహణ, బాల్కొండ నారాయణాచారి చేతులమీదుగా ఘనంగా ప్రతిష్ఠాపన జరిగింది.ఈ సందర్భన్ని పురస్కరించికొని ఆలయకమిటి,తాండవాసులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కారక్రమానికి ఆర్మూర్ ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి ఆజరై ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భముగా అయనమాట్లాడుతూ, 100% హిందుత్వం తాండాలలో యుంటుందని, ఇప్పడి వరకు తాండాలలో, మసీదులుకాని, చర్చిలుకాని, ఏర్పాడలేదని అన్నారు.తాండవాసులు గుడికి ప్రహరీగోడ కావాలని కోరగా, తప్పకుండ నిర్మింపాచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమములో తాండా విడిసి, గ్రామప్రజలు, బీజేపీ నాయకులు, అధిక సంఖ్యలో తాండామహిళలు, యువతి యువకులు, గ్రామపెద్దమనుసులు, పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి ముల్లా అనుకుంటున్నాడా..?

- దేశాన్ని, రాష్ట్రాన్ని రోహింగ్యాలకు అడ్డగా చేస్తావా..
- బీజేపీ అభ్యర్థులు అందరూ మంచి వేరే ఉన్నారు
- పార్లమెంటులోనూ పాసైన చట్టం అమలు చేయావల్సిన బాధ్యత ఉత్తమ్ కుమార్ రెడ్డి పై లేదా
- ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి జగిత్యాలను పిఎఫ్ఐ అడ్డగా చేశారు
- విలేకరుల సమావేశంలో బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఆగ్రహం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరిస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి ఒక వర్గానికి వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తూ ఆ వర్గానికి ముల్లా అనుకుంటున్నాడా అని, అమన్మెంట్ ఆక్ట్ ఈ. రాష్ట్రంలో అమలు చేయమని అధికారికంగా చెప్పేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఏం హక్కు ఉందని ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. క్యాబినెట్ నుంచి తప్పుకో అన్ ఫిట్ ఫెల్లో ఉత్తమ్ కుమార్ అని వ్యాఖ్యానించారు. రాగద్వేషాలకు లొంగకుండా తన బాధ్యత నిర్వర్తిస్తానని రాజ్యాంగ మీద ప్రమాణం చేసిన మంత్రి ఇక్కడ చట్టాలను అమలు చేయమని అధికారికంగా చెప్పడానికి ఈయన ఎవడు అని సవాల్ చేశారు. అసెంబ్లీలో బిల్లు పాస్ చేసుకుంటే జిల్లాలో అమలు చేయమంటే నడుస్తుందా అని ప్రశ్నించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలువక కాదు మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి ఇలా చేస్తున్నారని అన్నారు. బుధవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. సిటిజన్ షిప్ అమన్మెంట్ ఆక్ట్ అంటే ఏంటని, మీ తాత నెహ్రూ పెట్టిందేనని, చుట్టూ పక్కల దేశాలలో మత ప్రాతిపదికన అక్కడ ఇబ్బందులకు గురి అయ్యే భారతీయులను వారికి ఇక్కడ భారతదేశంలో పౌరసత్వం ఇవ్వాలని వారు పెట్టిందే అన్నారు. అప్పటి నుంచి 70 ఏళ్లుగా దీనిని అమలు చేయలేదని, అక్కడ ఇబ్బందులకు గురై ఇక్కడికి వచ్చిన హిందువులకు పౌరసత్వం ఇస్తుంటే వీళ్లకు ఏంటి నొప్పి అని అడిగారు. దీనికి కాంగ్రెస్ వాళ్ళు కారు కూతలు కుస్తున్నారని అన్నారు. సిఏఏ, ఎన్ఆర్సి కి ముస్లిం లకు ఎలాంటి సంబంధం లేదని, భారతదేశంలో ఉన్న ముస్లింలకు సంబంధమే లేదని అన్నారు. ఇల్లీగల్ గా బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి దేశానికి వచ్చిన వారికి మాత్రమే ఇబ్బంది అవుతుందని అన్నారు. పార్లమెంట్ లో పాసైన చట్టాన్ని అమలు చేయం అని చెప్పే హక్కు కాంగ్రెస్ పార్టీకి, ఆ నాయకులకు ఎవరికి లేదని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు తెలంగాణను ఏం చేద్దామనుకంటున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే కెసిఆర్ బోధన్ ను రోహింగ్యాలకి అడ్డగా మార్చారని అన్నారు. మీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి జగిత్యాలను పిఎఫ్ఐ అడ్డగా చేసిండని అన్నారు. దేశంలో ఉంటూ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించడం ఏంటని అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని రోహింగ్యాలకు అడ్డగా చేస్తారా అని ప్రశ్నించారు. నల్గొండ ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెబితే గాని వీళ్ళు బాగు పడరని, ప్రజలను బాగుపడనివ్వరని అన్నారు. బీజేపీ అభ్యర్థులు అందరూ బాగున్నారని, మంచి వారే ఉన్నారని, మోడీని చూసి ఓటు వేయాలని కోరారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి శేర్వాణి వేసుకొని, గడ్డం పెంచుకొని ముల్లాలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మహమ్మద్ అలీ జిన్నా లెక్క టోపీ పెట్టిండని ఎద్దేవ చేశారు. మొన్నటి వరకు ఎంపీగా ఉన్న ఉత్తమ్ దేశంలో చేసిన చట్టాలను (సిఏఏ, ఎన్.అర్ సి ) అమలు చేయవలసిన బాధ్యత ఈయనపై ఉందని అన్నారు. అలా కాకుండా మేము ఈ చట్టబద్ధత కలిగిన వాటిని అమలు చేయమని అధికారికంగా చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫైలెట్ నని చెప్పుకొని తిరిగే ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశంలో చట్టాన్ని, పార్లమెంట్ లో చట్టం చేసిన వాటిని గౌరవించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంతకు ముందు దేశంలో ఒక్క కాశ్మీర్ కు మినహాయింపు ఉండేదని కానీ 2019 ఆగస్ట్ 5 తరువాత 370 ఆర్టికల్ రద్దు చేసిన నుంచి కాశ్మీర్ కూడా అమన్మెంట్ ఆక్ట్ అమలుతో పాటు అన్ని చట్టాలు అక్కడ కూడా అన్ని రాష్ట్రాలతో పాటు అమలు జరుగుతున్నాయన్నారు. ఇదిలా ఉండగా తెలంగాణలో హెూం శాఖ సీఎం అధీనంలో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ లు రాజ్యాంగాన్ని అమలు చేయకుండా విస్మరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాలం రాజు, స్రవంతి రెడ్డి, ఆకుల హేమలత, పంచారెడ్డి లింగం, లక్ష్మీనారాయణ, హరీష్, రోషన్ లాల్ భోరా, బంటు రాము తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-04-24)_times of varha main (13-2).qxd 4/4/2024 6:13 AM Page 3



# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు బెంబేలెత్తిపోతున్నారు

- ఎంపీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి ప్రకటనపై కార్యకర్తల్లో నూతన ఉత్తేజం
- ఎంపీలుగా ఉన్న అరవింద్, కవిత వారి వ్యాపారాలు ప్రచారాల కోసమే లబ్ధి పొందారు
- గత పదివేల పాలనలో కవిత, అరవింద్ చేతుల్లో నియోజకవర్గం వెనుకబడిపోయింది
- పసుపు బోర్డు ఏర్పాటు గుజరాత్ లోని అహ్మదాబాద్ లోనా..? లేక నిజామాబాదులోనా..?
- అనుభవజ్ఞుడైన జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకుందాం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బంబేలు ఎక్కుతున్నారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. భీమ్గల్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి పేరును ప్రకటించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్తేజం మొదలైందని, అదేవిధంగా గత పది సంవత్సరాలుగా కవిత, అరవింద్ లను ఎంపీగా గెలిపించడం ద్వారా నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందని, అనుభవం లేని వారిని గెలిపించుకోవడం ద్వారా పార్లమెంట్ స్థితిగతులు పూర్తిగా మారిపోయాయని దీనిని జిల్లా ప్రజలు గమనించారని ఆయన అన్నారు. కల్వకుంట్ల కవిత, అరవింద్ లను గెలిపించుకోవడం ద్వారా అభివృద్ధిలో ముందుకు వెళ్లాల్సిన నిజామాబాద్ నియోజకవర్గ పూర్తిగా వెనుకబడిపోయిందని, వీరిద్దరిలో ఒకరు తమ వ్యాపారాల కోసం, మరొకరు ప్రచారం కోసం మాత్రమే పని చేసుకుని ప్రజల సమస్యలను పక్కన పెట్టారని మానాల మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్రంలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చిందని, అందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గాని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం, ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఐదు లక్షల రూపాయలు, ఎస్సీ ఎస్టీలకు ఇండ్ల నిర్మాణం కొరకు ఆరు లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఇన్ని అభివృద్ధి పనుల వల్ల బిజెపి, బీఆర్ఎస్ నాయకులు బెంబేలెత్తిపోతున్నారని, నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అనుభవజ్ఞుడైన జీవన్ రెడ్డి రావడం వల్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది అనే ఆలోచనతో నియోజకవర్గ ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. ఎలక్షన్లకు ముందు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పిన కవిత తెరిపించలేదని, అదేవిధంగా పసుపు బోర్డు తీసుకువస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చిన అరవింద్ ఒక అబద్ధపు జీవోను తీసుకువచ్చారని, ప్రభుత్వం జీవోను విడుదల చేస్తే పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నాం, దాని విధివిధానాలను రూపొందించి స్పష్టత ఇస్తుందని కానీ అలాంటిదేవీ లేకుండా పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని, నిజంగా పసుపు బోర్డు నిజామాబద్ లో ఏర్పాటు చేస్తారా లేక గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఏర్పాటు చేస్తారా అనే స్పష్టత అరవింద్ ఇవ్వాలని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. అజ్ఞాని అయినా అరవింద్ చేతిలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పెట్టి పూర్తిగా నియోజకవర్గ అభివృద్ధి వెనుకబడే విధంగా చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు సరైన ఆలోచనతో జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జయ జయ నరసయ్య, నియోజకవర్గ యూత్ ఇంచార్జి నాగేంద్ర, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ వాకా మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంత రావు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేశాయి కల్పన, వెంకమ్మ, గంగమని, యూత్ టౌన్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ జిల్లా కార్యదర్శి చరణ్, సురేష్ సతీష్, రవి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి రెహమాన్, బుర్రన్న నారాయణ, శ్యామ్ రాజ్, లక్ష్మణ్, పృథ్వీరాజ్, శివగంగాధర్, బాలయ్య, జెసిబి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

పాల్గొన్న నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాంజ్ లో గల శివాజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, తహీర్ బిన్ హందన్, నరాల రత్నాకర్, ఢిల్లీ పవర్, భక్తవత్సలం, విక్కీ యాదవ్, ఆకుల లలిత, మాజీ మేయర్ సుజాత, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు డాక్టర్ ఎం సుధాకర్ రావు 74వ జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులు ఎన్ ప్రదీప్ రావు చిత్రపటం కు పూలమాల వేసినారు. సుధాకర్ రావు చేసిన సేవలు ఘన మైన సేవలు రాజకీయ రంగాలలో పేరు ప్రతిష్టలతో పాటు ఆరోగ్యం శ్రీలలో కీలకమైన పాత్ర వహిం చిన వ్యక్తి సుధాకర్ రావు జన్మదినఈ సందర్భంగా ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు కమటం సుందర్ దేవకుమార్ ఇస్సాకు జ్ఞాని పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ బార్ అసోసియేషన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు పోశెట్టి పేర్కొన్నారు. బుధవారం బోధన్ పట్టణం కోర్టు సముదాయ భవనంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ ను అధ్యక్షులు ఈరడి పోశెట్టి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ పల్నాటి సమ్మయ్య ను క్రీడా, సాంస్కృతిక కార్యదర్శిగా, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎస్.గంగాధర్ గౌడ్, ఎస్.సాయిలు, వై రాఘవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుని కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఎస్ఆర్ కోటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు సయ్యద్ అప్సర్ పాషా, సంయుక్త కార్యదర్శి వాజీద్ హుస్సేన్, అధికారి శ్రీధర్ బాబు, లైబ్రరీ సెక్రెటరీ ఆరిపోద్దిన్ లు ఉన్నారు.

# సృజనాత్మకతను వెలికి తీయడమే ధారణ లక్ష్యం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

చిన్నారుల్లో నిబిడీకృతమైన సృజనాత్మకతను వెలికితీయడమే ధారణ లక్ష్యమని జ్యోతిష్య పండితులు ఉదయ్ శర్మ నాగర్ పేర్కొన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నేటి చిన్నారులే రాబోయే రోజులకు మూలస్తంభాలని, కాబట్టి వారిని సమాజంలో సభ్య సమాజాన్ని నిర్మాణం చేసే దిశగా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో, అజ్ఞానాన్ని సాగనంపి జ్ఞానాన్ని వెలుగులోకి తీసుకురావాలని ధారణ సంస్థ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయ్ శర్మ తెలిపారు. మన వేదిక్ సాంప్రదాయాలు తెలియని కారణంగా పిల్లలు, సెల్ ఫోన్లు, టీవీ లు చూస్తూ పాశ్యాత్య సంస్కృతి వైపు దృష్టి సారిస్తున్నారని, పిల్లల్లో క్రమశిక్షణ, తెలివిని పెంచడంతో పాటు, యోగా, ధ్యానం వంటి అంశాలను సమ్మిలితం చేసి ప్రతీ సమస్యకు పరిష్కారం వుంటుందనే విషయంపై ధారణ సంస్థ ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. లెక్కల్లో ధైర్యం చెదిరి పోకుండా, సులభ రీతిలో పరీక్షల్లో విజయాలు సాధించే విధంగా తాము 'ధారణ' ద్వారా సులభతరంగా కృషి చేసేందుకు చిన్నారులకు తయారు చేస్తామన్నారు. వేసవి సెలవుల్లో భాగంగా ఈ నెల29 నుంచి జూన్2 వరకు సమ్మర్ క్యాంప్ ను బోధన్ పట్టణంలోని ఆంథోనీస్, లయోలా పాఠశాలలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రశాంత్, శ్రీ విద్య, సాయి సుమ హారిక తదితరులు ఉన్నారు.



# మతమధ్య విద్వేషాలను రెచ్చగొట్టి బిజెపి అధికారంలోకి రావాలని చూస్తుంది

- ఓట్ల కోసం బిజెపి దిగజారుడు రాజకీయాలను మానుకోవాలి
- అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగాన్ని తొలగిస్తాం అనడం హాస్యాస్పదం
- మత విద్వేషాలను నింపి గెలవాలని తాపత్రయపడటం పిరికిపంద చర్యగా అభివర్ణిస్తాం
- పదేళ్ల పాలనలో బిజెపి విద్య, వైద్య రంగాన్ని గాలికి వదిలేసింది
- బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే మణిపూర్ రాష్ట్రంలా దేశాన్ని అగ్నిగుండంగా మార్చేస్తుంది
- రాజ్యాంగానికి ప్రమాద ఘంటికలు సెమినార్ లో హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్ర కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఓట్ల కోసం మత మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి బీజేపీ మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని, 18వ లోక్ సభలో ఎన్నికలలో బీజేపీ మతతత్వ పార్టీని ఓడించాలని హై కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్ర కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మల్లు స్వరాజ్యం ద్వితియ వర్ధంతి సందర్భంగా స్థానిక నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి అద్యక్షతన రాజ్యాంగనికి ప్రమాద ఘంటికలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం మతాలలో చిచ్చు పెడుతూ రాజకీయాలను అస్థిరపరుస్తూ ఈ 18వ లోక్ సభ ఎన్నికలలో బిజెపి ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలను చేయడం మానుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా 1976 42వ రాజ్యాంగ సవరణలో పొందుపరిచిన లౌకిక భావాన్ని, సోషలిస్ట్ భావాలను భారత రాజ్యాంగం నుంచి తొలగించడమే కాకుండా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన ఈ భారత రాజ్యాంగాన్ని తొలగిస్తామని మాట్లాడడం హాస్యస్పదం అని అన్నారు. అదేవిధంగా ఈ దేశాన్ని ఐక్యంగా కాపాడాల్సిన నాయకత్వాన్ని ప్రజలందరూ ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ దేశం మత ఉన్మాదం పై ఆధారపడింది కాదని లౌకిక, ప్రాథమిక హక్కులే కాపాడే మూల స్తంభాలనీ అని అన్నారు. బిజెపి మతవిద్వేషాలను ప్రజలలో నింపి గెలవాలని తాపత్రయం పడుతుందని అన్నారు. దీనిని జస్టిస్ చంద్రకుమార్ పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్, ఈడి సిబిఐ తదితర రాజ్యాంగ సంస్థలను సైతం తన గుప్పిట్లోకి తీసుకోనీ ప్రతిపక్ష పార్టీలను అణిచివేసి మరొకసారి రాజ్యాధికారాన్ని అందుకోవాలని మోడీ ఆశిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికలలో బీజేపీకి 400 సీట్లు ప్రజలు అందిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని మాట్లాడడంలోని అంతర్యం ఏముందో ప్రజలందరూ గమనించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచి ఈడి సిబిఐ సంస్థలచే దాడులు జరపడం బాధాకరమని అన్నారు. అత్యధిక ఎలక్ట్రోల్ బాండ్లలో బిజెపికి కార్పొరేట్ సంస్థలు ఎక్కువ డబ్బులు అందించాయని ప్రజలకు తెలియకుండా మభ్యపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలపై దాడులు చేయడం సరికాదన్నారు. బీజేపీ పదేండ్ల అధికారంలో విద్యా వైద్యాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. అదేవిధంగా దేశంలో బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తే మణిపూర్ రాష్ట్రంలా ఈ దేశాన్ని అగ్నిగుండంగా మారుస్తారని అన్నారు.

## పక్క దేశాల కన్నా మన దేశం వెనుకంజలో ఉండటం బాధాకరం : ప్రముఖ జర్నలిస్టు పద్మజా షా

ప్రముఖ జర్నలిస్ట్ పద్మజా షా మాట్లాడుతూ ఈ దేశం ప్రపంచపు ఆహార సూచికలో, ప్రపంచ సంతోష సూచికలో, పర్ క్యాపిట సూచికలో మన దేశం మన పక్క దేశాల కన్నా వెనుకంజ లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ దేశం నిరుద్యోగంతో పేదరికంతో దీనస్థితిలో ఈ దేశం మగ్గిపోయిన కానీ ఈ మోడీ ప్రభుత్వం ఏమో ఈ దేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతుందని మాట్లాడడం దారుణమని అన్నారు. అదేవిధంగా ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు అబ్బాస్ మాట్లాడుతూ బిజెపి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని హిందూ ముస్లిం మతాలలో చిచ్చులు పెట్టడం వెన్నతో పెట్టిన విద్యగా మారిందని, ఈ బీజేపీ ప్రభుత్వాన్ని రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలంతా ఓడించి లౌకిక తత్వ పార్టీలను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, కే. రామ్మోహన్రావు, నర్రా రామారావు, గైని గంగారం, పాస్టర్ ఆనంద్, శ్రీధర్, శంతన్, ఈవిల్ నారాయణ, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత మాత ముద్దు బిడ్డ, హిందూ హృదయ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 344వ వర్ధంతి సందర్భంగా అమల్వాడి, శివాజీ చౌక్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు హిందూ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు భారత జాతిని సిద్ధం చేసిన మరాఠ యోధుడు, మన నవ భరతానికి స్ఫూర్తిప్రదాత ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, ఆ కాలంలో మన భారత దేశాన్ని పట్టి పిడిస్తున్న మొఘలు, ఔరాంగజేబు లాంటి వాళ్ళు హిందూ దేవాలయాలపైన, హిందూ ఆడబిడ్డలపైన దాడులు చేస్తుంటే హిందువులను బానిసలుగా వ్యవహరిస్తున్న తరుణంలో ఈ భారత మాత సంకెళ్లు తెంచడానికి షాహాజీ, జిజియాభాయ్ దంపతులకు జన్మించిన యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అతని 17 ఏళ్ల నుంచే తన యుద్ధ నీతితో గేరిళ్ల సైన్యలను తయారు చేసుకొని తురుస్కులను, మొఘలు లను తరిమికొట్టి వారి గుండెల్లో సింహ స్వప్నం లా నిద్రపోయిన యోధుడు అని, అతని పాలనలో కుల, మాత, జాతి వివక్షత లేకుండా హిందూ దేవాలయాలతో పాటు మసీదు లను కూడా కట్టించడని, జామిందరి, పెత్తందారి, విధానాన్ని రద్దు చేసి ఇతర రాజులకు ఆదర్శంగా నిలిచాడని అతని పట్టాభిషేకం వార్షికోత్సవాన్ని హిందూ సామ్రాట్ దినోత్సవంగ జరుపుకుంటామన్నారు. మనందరం కూడా ముఖ్యంగా యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకొని మనవంతు ఈ దేశాన్ని, మన హిందూ ధర్మాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. శివాజీ మహారాజ్ కి మన ఆడబిడ్డలే కాకుండా శత్రువులు ఆడబిడ్డలను కూడా తల్లి లాగే చూసే గొప్ప సంస్కారం నూరి పోసిన తల్లి జిజియా భాయ్ అలాంటి తల్లి ని ఆదర్శంగా తీసుకొని చిన్నప్పటినుండే పిల్లలకు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, మన హిందూ ధర్మం, దేశం కోసం పోరాటాలు చేసిన వీరుల గదాలను నూరి పోయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్పొరేటర్లు, 35, 36 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-04-2024


## జాతీయస్థాయి సాఫ్ట్బాల్‌లో రాణించిన సుద్ధపల్లి గురుకుల విద్యార్థులు

**గంగోత్రి, నిషిత, లిఖిత ను సన్మానించిన ప్రిన్సిపల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ లో రాణించి గోల్డ్ మెడల్ సాధించిన శుద్ధపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపల్ గోదావరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల మహారాష్ట్ర ఔరంగాబాద్ లోని చత్రపతి శివాజీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో రాష్ట్ర జట్టు తరఫున సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి క్రీడాకారులు గంగోత్రి, నిషిత, లిఖిత పాల్గొని జట్టు ప్రథమ స్థానం నిలవడానికి కీలక పాత్ర పోషించి బంగారు పతకాలు అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ గోదావరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోదావరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపడంలో మా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపల్ గోదావరి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, వైస్ ప్రిన్సిపల్ దీపివాణి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వనిత, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు నల్లూరి లత, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ వేముల మౌనిక, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

# "కార్ కా కామ్ ఖతం"

- గులాబీ దళాన్ని వీడుతున్న ప్రధాన నాయకులు, కార్యకర్తలు
- ఘర్ వాపసి లో సొంత గూటికి చేరుతున్న కమలం వీరులు
- భారతీయ జనతా పార్టీలో నూతన ఉత్తేజం
- పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు దినేష్, ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ లో కారు గుర్తు పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుంది. అధికారంలో ఉన్నప్పుడు ఆకాశంలోకి ఎగిరిన కారు ఇప్పుడు ఏకంగా పాతాళం లోకి వెళ్ళిపోతున్న ప్రత్యక్ష సందర్భాలు నిజామాబాద్ అర్బన్ పరిధిలో నెలకొంటున్నాయి. గులాబి దళాన్ని వీడి కమలం వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో బిజెపి పార్టీ నుంచి కార్పొరేటర్ గా గెలుపొందిన పలువురు ఒకరి వెనుక ఒకరు యూ టర్న్ తీసుకుంటూ సొంత గూటికి దారి పట్టారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతంలోని ఘర్ వాపసి కార్యక్రమం విజయవంతంగా ఊపందుకుంది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఘర్ వాపసి చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ కార్పొరేటర్ సాదుల సాయి వర్ధన్ తో పాటు కులసంఘాల పెద్దలు, యూత్ భారీగా బిజెపిలో చేరారు. వారిని ధన్పాల్ సూర్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం ఆయన మాట్లాడుతు నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో వికసిస్తుందని, భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా, విశ్వగురువుగా నిలబెట్టాలనే సంకల్పంతో బిజెపి పార్టీ పని చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే సోనియా, సోనియా గాంధీ పిల్లలు బాగుపడతారని, బిఆర్ఎస్ కీ ఓటు వేస్తే కేసిఆర్ కుటుంబం బాగుపడుతుందని, బిజెపి కీ ఓటు వేస్తే మాత్రం భారతదేశ పిల్లలు అందరు బాగుపడతారని అన్నారు. తెలంగాణాలో ప్రభుత్వం ఏర్పడ్డ వందరోజుల్లో కాంగ్రెస్ పైన ప్రజలు విశ్వసాన్ని కోల్పోయారని అన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన తరువాత కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను గాలికి వదిలి, ఎన్నికల మేనిఫెస్టో తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసారని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు తోడు దొంగలే అని, ఆ రెండు పార్టీల ఎజెండా కమిషన్లు, కుంభకోణాలు, కబ్జాలు, దోచుకోవడమే అని ఎద్దేవా చేసారు. బిజెపి నరేంద్రమోదీ పరిపాలనలో ఒక్క అవినీతి కూడా జరగలేదని, ఈ పదేళ్లలో ఎన్నో విప్లవత్మక విజయాలు సాధించామని, హిందువుల ఏళ్ల నాటి కల బాల రాముని అయోధ్యలో ప్రతిష్టించి ప్రపంచదేశాలను భారత్ వైపు చూసేలా చేసిన ఘనత బిజెపి పార్టీది అని అన్నారు. అంతేకాకుండా 370 ఆర్టికల్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్, ట్రిబుల్ తలాక్ రద్దు, కామన్ సివిల్ కోడ్, తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ప్రకటించిన ఘనత కూడా బిజెపిదే అని అన్నారు. అంతేకాకుండా చిట్టచివరి పేదోనికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకునే ఏకైక పార్టీ బిజెపి అని ధీమా వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్, కాంగ్రెస్ మాయ మాటలకూ విస్తూపోయిన తెలంగాణ ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం అన్నారు. తెలంగాణలో అధిక స్థానాలతో పాటు ఇందూర్ లో కూడా మరోసారి కాషాయ జెండా ఎగరడం పక్కా అని, అర్బన్ లో అత్యధికంగా లక్ష ఓట్లు సాధిస్తాం అని ధీమా వక్తం చేసారు. ఘర్ వాపసి లో భాగంగా తిరిగి బిజెపి పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపి లు గిరిజనులకు నామినేటెడ్ పోస్టులు కూడా ఇవ్వలేదు

**కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఆదివాసీల పూర్తి మద్దతు**

**ఈనెల 7న గిరిజన బంజారా సమావేశం**

**వివరాలు వెల్లడించిన ఆదివాసి గిరిజన చైర్మన్ కేతావత్ యాదగిరి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇదివరకు అధికారంలో ఉన్న బిజెపి గాని టిఆర్ఎస్ పార్టీ కానీ గిరిజనులకు కనీసం నామినేటెడ్ పోస్టులు కూడా ఇవ్వలేదని, ఈ నేపథ్యంలో ఈనెల 7న ఆదివాసీ గిరిజన బంజారా సమావేశం ఏర్పాటు చేయనున్నామని జిల్లా ఆదివాసీ గిరిజన చైర్మన్ కేతవత్ యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఈనెల 7న మాధవ నగర్ లోని బృందావన్ గార్డెన్ లో నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశం, జిల్లా ఆదివాసీ గిరిజన సమావేశం ఏర్పాటు చేయనున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చామో అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డికి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా నలుమూలల నుంచి ప్రతి ఒక్క గిరిజన బంధువులు హాజరు కావాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఉన్న ఆదివాసీలు, లంబాడా సోదరులు అందరూ పెద్ద ఎత్తున రావాలని పిలుపు నిచ్చారు. అందరం ఏకమై మన సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేద్దామన్నారు. బీ అర్ ఎస్ పార్టీ మోసపూరిత మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసింది చాలని, బీజేపి ని నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఎంపీ అరవింద్ ఏ ఒక్క గిరిజన తాండకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ పార్టీ ని నెత్తి మీద మోసిన ఘనత గిరిజనునిదని, కానీ వారికి ఎలాంటి లాభం చేయలేదని అన్నారు. బిజెపి పార్టీ కూడా ఏమీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరా గాంధీ గిరిజనులకు ఇల్లు కట్టించి, లోన్స్ ఇచ్చి, బోర్లు వేయించి గిరిజనులను ఆదుకున్నారని అన్నారు. అలాంటి పార్టీకి మద్దతుగా నిలిచి గెలిపించుకుంటామని అన్నారు.

రాష్ట్ర స్థాయి బంజారా సేవ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షుడు, రాంపూర్ పిఏ సీ ఎస్ చైర్మన్ తారచంద్ మాట్లాడుతూ.. గిరిజన ఆదివాసీ అధ్వర్యం లో ఐదు నియోజక వర్గాల పరిధిలో అది వాసి గిరిజన సమా వేశానికి విచ్చేసి మన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి మద్దతు తెలపా లనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి, మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి తో పాటు బంజారా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరుకాను న్నారని అన్నారు. ఆదివాసి గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై బంజరుల ఐక్యతను చాటాలని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఎన్నడూ కూడా బంజరుల సమస్యలపై పోరాటలేదని, ఏ ఒక్క తండాకు వెళ్లి మన బాధలు, గాథలు వినలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతి ఇస్తే మన సమస్యలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు సుభాష్ జాదవ్, మల్కాపూర్ మాజీ సర్పంచ్ ప్రకాష్ నాయక్, రాజు, ఆదివాసీ వైస్ చైర్మన్ బాల్ రాజు నాయక్, ధర్పల్లి మండల అధ్యక్షుడు మంగ్యా నాయక్, రూరల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, మోపాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రవీందర్,వినోద్, దాదు రావు పాల్గొన్నారు.

## బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చిరంజీవి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భారతీయ జనతా పార్టీ యువజన విభాగం అసెంబ్లీ కన్వీనర్ కల్వే చిరంజీవి ఆధ్వర్యంలో పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు యువత ముందుకు వస్తున్నారని చిరంజీవి తెలిపారు. అదేవిధంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కంకణ బద్దులమై ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా బిజెపి పార్టీ కాండువా తో వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిని అందరిని అరవింద్ అభినందించి పార్టీ సిద్ధాంతాల మేరకు పనిచేయాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఈఎంటి దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రజలకు సేవలు అందించడంలో అత్యవసర సేవల విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఈఎంటి దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో 108 సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఈఎంవి విజేందర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా నిరంతరం ప్రజల సేవలో అంకితభావంతో పనిచేస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరికీ ఈఎంటి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్మూర్ సంతోష్ రెడ్డి, బాణేష్, ఆనంద్, శ్రీను, పూర్ణచంద్, సదానంద్, మహేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన కోసం పాటుపడదాం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ భగత్ సింగ్ గా పేరు పొందిన దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన కోసం మనమందరం పాటు పడదామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య 97వ జయంతి సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు దొరల గడీల పాలనకు వ్యతిరేకంగా, నిజాం నిరంకుశ పాలనకు ఎదురుతిరిగి రజాకార్ల వెన్నులో వణుకు పుట్టించిన యోధుడు దొడ్డి కొమురయ్య అని, దొడ్డి కొమురయ్య లాంటి యోధుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని అన్నారు. తెలంగాణ తల్లి బానిస సంకెళ్లు తెంచడానికి ఎంతో మంది యోధులు తమ ప్రాణాలు అర్పించారాని అందులో దొడ్డి కొమురయ్య మొదటివారని, తమ వర్గంలో ప్రజలను చైతన్యం చేయడమే కాకుండా వెట్టి చాకిరీ విముక్తి కోసం, తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధులుగా అమరులైన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కుల చారి దినేష్, జిల్లా జనరల్ సెక్రటరీలు, పొంతంకర్ లక్ష్మినారాయణ, న్యాలం రాజు, నిజామాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి శ్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు ఇల్లేందుల మమతా ప్రభాకర్, మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, నీచ్చంగ్ కృష్ణ, మీసేవ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నారీ శక్తి ఫిట్నెస్ రన్నింగ్ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ మండలంలోని ఎస్ ఎస్ ఎల్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నారిశక్తి ఫిట్ నెస్ రన్నింగ్ మహోత్సవాన్ని నెహ్రు యూవ కేంద్రం, సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువక కేంద్రం వలేంటిర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ ఒకప్పుడు దేశంలో మహిళలు కేవలం వంటింటికీ మాత్రమే పరిమితమై ఉండాలి అన్నారు ఆ రోజులు పోయి నేడు నారి ఫిట్ తో ఇండియా హిట్ అనే స్థాయికి ఎదిగారు .ఈ సృష్టిలో నారి లేకపోతే ఈ సృష్టికి మనుగడ లేదు .నేడు దేశంలో అన్ని రంగాలలో నారిలే ముందువరుసలో ఉంటూ అభివృద్ధి వైపుకు పరుగులు పెడుతున్నారు అన్నారు.వారిని ఉద్దేశించి భారత ప్రభుత్వం నారి ఫిట్ ఇండియా హిట్ ను చేయడానికి 100 మీటర్ ల పరుగు పందాలు నిర్వహించి గెలుపొందిన అమ్మాయిలకు తగిన బహుమతు లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్ ,నర్సింగ్ కళాశాల ఉపాధ్యాయులు స్వర్ణలత, తదితరులు, పాల్గొన్నారు.

## కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ను కలిసిన డిఐఈఓ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిగా రవికుమార్ నియమితులైన తర్వాత నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తో పాటు నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షుడు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి రజియుద్దిన్ అస్లాం, జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు నరసయ్య ఉన్నారు



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-04-2024


# మెదక్ జిల్లాలో 15న కెసిఆర్ భారీ బహిరంగ సభ

**మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పర్యటన**

**రైతు సమస్యలపై తిరుగుబాటు**

**లక్షల్లో జనాలు వచ్చే విధంగా ప్లాన్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లాలో ఈ నెల 15 తారీఖున కెసిఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకి మాజీ సీఎం, కసీఆర్ హాజరుకానున్నారు. రైతు సమస్యలపై బహిరంగ సభ నిర్వహిస్తున్న ఈ సభకు లక్షల్లో జనాలు వచ్చేలా ప్లాన్ చేస్తోంది. ఇది ఇలా ఉండగా.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల హడావిడి కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కడియం శ్రీహరి రాజీనామా గులాబీ పార్టీకి పెద్ద తలనొప్పులు తీసుకువచ్చింది.

ఇచ్చిన టికెట్ కాదని కాంగ్రెస్లో చేరారు కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు. దీంతో వరంగల్ ఎంపీ టికెట్ ఎవరికి ఇవ్వాలనే దానిపై కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆలోచన చేస్తున్నారు. ఈ తరుణంలోనే ఓ కొత్త పేరు తెరపైకి వచ్చింది.వరంగల్ ఎంపీ అభ్యర్థిగా పెద్ది స్వప్న ను ఫైనల్ చేసేందుకు సిద్ధమయ్యారట. పెద్ది సప్న ఎవరో కాదు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య. పెద్ది స్వప్న కూడా ఎస్సీ మాల సమాజక వర్గానికి చెందినవారు.



వరంగల్ ఎంపీ టికెట్ కూడా దళితులకు కచ్చితంగా ఇవ్వాల్సిందే. అందుకే నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య పెళ్లి స్వప్నకు ఇచ్చేందుకు కెసిఆర్ రంగం సిద్ధం చేశారట.

## టీఎన్జీవోస్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టిఎన్జీవో ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని "ఇఫ్తార్ విందు" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జమాతే ఇస్లాం హింద్ జిల్లా అధ్యక్షుడు హాఫీజ్ లఈక్ ఖాన్ హాజరై రంజాన్ మాస సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు (దువా) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... మొదటగా మైనార్టీ ఉద్యోగ సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేస్తూ, గత పది సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తు, అన్ని మతాలు ఒక్కటే అని సర్వమత సమ్మేళన కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యవర్గ బృందాన్ని అభినందించారు. అనంతరం ముస్లిం మత పెద్దలకు, ముఖ్య అతిధులకు ఖజుర పండు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఎంప్లాయ్ జేఏసీ జిల్లా చైర్మన్ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీజీవో జిల్లా




అధ్యక్షుడు సంఘం అమృత్ కుమార్, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు గైని గంగారం, పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, అతిక్ అహ్మద్, దినేష్ బాబు, ఉమా కిరణ్, ముస్లిం మైనార్టీ ఉపవాస దీక్షకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ముస్లిం సోదరులందరికీ పేరుపేరున మరోసారి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంప్లాయిస్ జేఏసీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ కోరారు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఉన్న ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి మల్లికార్జున్, ఇన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ కిష్టయ్య సొసైటీ సీఈఓ మోహన్, అగ్రికల్చర్ ఆఫీసర్ రవి, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరులోనిభవిత పాఠశాలలో దివ్యాంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు చేశారు. ఫిజియోథెరపీ వైద్యులు నవీన్ సాయి ఆధ్వర్యంలో పలు రకాల వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థులు ఎలాంటి నిరోత్సహ పడకుండా అన్ని రంగంలలో ముందుకు పోవాలని సూచించారు. ఇంటి వద్ద ఫిజియోథెరపీ చేసుకునే విధానాన్ని ఆయన వారికి తెలియజేశారు.

## మండల అభివృద్ధికి సహకరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ . మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామం మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ను సన్మానించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల లో ఎలాంటి సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి ఉన్నారు.



## పెద్ద మల్లారెడ్డిలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవో లక్ష్మి దొడ్డి కొమురయ్య 97జయంతిని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్లస్వామి, గ్రామ అధ్యక్షుడు చిట్కూరి మైపాల్, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు భూమికోసం బానిస సంకెళ్లు విముక్తి కోసం పోరాడిన వీరుడు దొడ్డి కొమురయ్య 97 వ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయంలోని సిబ్బంది మరియు కుల పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 97వ జయంతి ఉత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండల కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం దొడ్డి కొమురయ్య 97వ జయంతి ఉత్సవాన్ని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, కురుమ సంఘం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. కురుమ సోదరులు దొడ్డి కొమరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కురుమ సంఘం మండల అధ్యక్షుడు బీరుగొండ, బాన్సువాడ నియోజకవర్గం అధ్యక్షులు గంగుల గంగారం, జిల్లా కార్యవర్గ సభ్యులు పరువు గొండ తో పాటు ఏడవ వాడు కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సుగొండ తో పాటు కురుమ సోదరులు, తదితరులు, పాల్గొన్నారు

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గంలోని పలు వివాహాది శుభకార్యాలకు హాజరై వారి కుటుంబ సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ డీసీసీబీ చైర్మన్, బారాస పార్టీ రాష్ట్ర నాయకులు,బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ పట్టణ కేంద్రములో గల భారత్ గార్డెన్ లో నసురుల్లాబాద్ మండల అంకోల్ గ్రామం మాణిక్యం యాదవ్ కుమారుడు వినయ్ యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులు వినయ్ యాదవ్ - స్రవంతి లకు శుభాకాంక్షలు తెలిపారు. బీర్కూర్ మండల కేంద్రంలో ప్రసాద్ కుమారుల నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.నసురుల్లాబాద్ మండలం మైలరం గ్రామం ధూళి శంకర్ కుమార్తె మౌనిక వివాహానికి హాజరై నూతన వధూవరులు మౌనిక - తేజ లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ శుభకార్యాలలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

## 7న మోడల్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివ నగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఈనెల 7వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు ఇదివరకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు ఆరవ తరగతి విద్యార్థులకు ఆదివారం ఉదయం పది గంటల నుండి 12 గంటల వరకు ఎగ్జామ్ నిర్వహించబడుతుందని ఏడు నుండి పదవ తరగతి పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామన్నారు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ క్రింది లింకు ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ విధులు, బాధ్యతల నిర్వహణపై సన్నాహక సమావేశం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాక..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ స్థాయి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ విధులు , బాధ్యతలు, నిర్వహణ పై ఒక రోజు సన్నాహక సమావేశం (వర్క్ షాప్) విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం బాన్సువాడ పట్టణానికి అతి సమీపంలో ఉన్న ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు బాన్సువాడ మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ , మేజిస్ట్రేట్, కామారెడ్డి జిల్లా జితేష్ వి.పాటిల్ ,జిల్లా విద్యాశాఖాధికారి రాజు తోపాటుజిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ప్రతినిధులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవి- ఎయిడ్స్పై అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండల కేంద్రంలో ని ప్రభుత్వం నర్సింగ్ కళాశాలలో నెహ్రు యూవ కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవి- ఎయిడ్స్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాన్సువాడ ఏరియా ఆసుపత్రి ఎయిడ్స్ కౌన్సిలర్ శ్రీలత, రాజ్యాలక్ష్మి హాజరై మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా .శ్రీలత మాట్లాడుతూ నేడు దేశంలో ఎక్కువ మంది యువత 15 సం నుండి 25 సం మధ్య లో ఉన్న వారు ఈ మహమ్మారి బారిన పడుతున్నారు. ఎందుకంటే వారిలో వచ్చే హర్మన్ మార్పువల్ల వారు తక్షణ ఆనందం కోసం వారి బంగారు భవిష్యత్తు ను పడుచేసుకుంటున్నారు .ఎయిడ్స్ ముఖ్యంగా 4 కారణల వల్ల మనకు దగ్గరవుతుంది . 1. ఆ లైంగిక శృంగారం,2. ఒకరి కంటే ఎక్కువ మందికి వాడిన సూదులు,3. రక్త మార్పిడి ,4. తల్లి నుండి బిడ్డకు పై నాలుగు కారణాలవల్ల మానవ శరీరంలో ప్రవేశిస్తుంది ఒక్క సారి మనిషి జీవితంలో ఎయిడ్స్ వస్తే మాత్రం మనిషి చనిపోయేఅంత వరకు వదలదు దాన్ని వైరస్ ను నిర్మూలించగరము అంతే తప్ప వైరస్ నూ అంతం చేయలేమన్నారు. నెహ్రూ యువకుల కేంద్రం వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ హెచ్ఐవి- ఎయిడ్స్ నేడు చాప క్రింద నిరులగా పాకుతుంది ముందుగానే జాగ్రత్త పడితే మంచిది లేకపోతే దానివల్ల కలిగే నష్టాన్ని ఎవ్వరు ఆపలేరు. ప్రపంచంలో అత్యంత యువత కలిగిన దేశం మనది అలంటి యువత చెడుదరిన పడితే అది మన దేశ అభివృద్ధి కె నష్టం అందుకని యువతను సన్మార్గంలో నడిపే బాధ్యత మన అందరిదీ అన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీలత,భాగ్యలక్ష్మి, సునీల్ రాథోడ్ కళాశాల ప్రిన్సిపాల్ భూలక్ష్మీ , స్వర్ణలత, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయాన్ని బుధవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక మాఫియా పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి బాధ్యులను గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్, బాన్సువాడ తహసిల్దార్ వరప్రసాద్, తోపాటు ఈ ఈ ఇరిగేషన్, ఏడి సర్వేయర్ తోపాటు బీర్కూర్, బాన్సువాడ, మండలాల తాసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-04-2024
6

# సైబర్ మోసాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**శ్రీనివాస రావు, సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,ఐపిఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి లో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్, తుంగతుర్తి పోలీసు అధ్వర్యంలో విధ్యార్ధులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి. గారు హాజరై మాట్లాడి నారు. సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజు, రోజుకు మితిమీరి పోతున్నాయని, వారి బారినుండి తప్పించుకోవాలంటే అవగాహనే ఒక్కటే మార్గమని, విధ్యార్థులు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఇంట్లో పెద్దవారిని అప్రమత్తం చేయాల అని సూచించారు, అనవసరంగా అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని సూచించారు. ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, డబ్బులు ఫ్రీ గా వస్తున్నాయి అంటే దాని వెనక ఏదో మోసపూరిత కుట్ర దాగి ఉందని గుర్తించాలన్నారు, సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే 1930 కాల్ చేసిగాని, ఎన్ సి ఆర్ బి ( సైబర్ క్రైమ్ గవర్నమెంట్ )పోర్టల్ నందు గాని రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, ఎస్సై ఏడుకొండలు, సైబర్ క్రైమ్ సిబ్బంది సైదులు, మహేష్, పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకల శుభాకార్యం పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త చెరుకు బస్వారెడ్డి రాణి కుమారుని పెళ్లి వేడుకలలో పాల్గొని వదువరులతో పాటు వారి కుటుంబ సభ్యులకు హార్ధిక శుభాకాంక్షలు తెలియజేసిన బాన్స్ వాడ ఏఎంసి మాజీ చైర్మన్ నేర్రే నర్సింలు, మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, బోర్లం గ్రామ నాయకులు. ఈ కార్యక్రమం లోబాన్స్ వాడ బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి టి రాజేశ్వర్ గౌడ్, గ్రామ రెడ్డి సంక్షేమ సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వారెడ్డి ,బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బోర్లం సొసైటీ డైరెక్టర్ మన్నే రమేష్, బి ఆర్ ఎస్ విద్యాసాగర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి , ఎస్సీ సెల్ నాయకులు డాక్టర్ సాయిలు, జోగోళ్ళ మోహన్, తదితరులు, పాల్గొన్నారు.

# ఝాన్సీకి ఎంపీ నామ పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మంలోని సంకల్ప ఆస్పత్రిలో డెంగ్యూ వ్యాధికి చికిత్స పొందుతున్న చింతకాని మండలం లచ్చగూడెం గురజాల ఝాన్సీ ని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మంగళ వారం ఉదయం ఆస్పత్రిలో పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించాలని నామ డాక్టర్లను కోరారు.కార్యక్రమంలో చింతకాని జడ్పీటీసీ తిరుపతి కిషోర్, శ్రీయుతులు పొన్నం వెంకటేశ్వర్లు,వీరభద్రం,తన్నీరు రవి, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకం కావచ్చు!

**మెడికల్ ఆఫీసర్ డా.. ప్రవీణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో తహశీల్దార్, ఎంపిడివో అధ్యక్షతన , మెడికల్ ఆఫీసర్ సమక్షం లో,వడదెబ్బ,పై అవగాహన గురించి మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డా.. ప్రవీణ్ మాట్లాడుతూ వడదెబ్బ వలన కలిగే అనర్థాలు, దాని బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలు, పాలిచ్చే తల్లులు,వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడే వారు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఉదయం 12 నుండి 5 గం. ల వరకు బయటకు వెళ్లకూడదని ఒక వేళ బయటకు వెళ్లేటప్పుడు వాటర్ బాటిల్, గొడుగు తీసుకెళ్లాలని, బయటి నుండి వచ్చిన వెంటనే చల్ల నీళ్ళు త్రాగ కూడదని, వెంటనే స్నానం కూడ చేయకూడదని అలా చేస్తే శరీరం లోని రక్త నాళాలు సంకోచించి స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందని చెప్పారు. వడదెబ్బ తాకిన వ్యక్తిని నీడ ప్రదేశానికి తీసుకొచ్చి, దుస్తులు వదులు చేసి, తడిగుడ్డ తో తుడిచి, ఛాతీ భాగం, కాళ్ళు ఎత్తులో ఉంచాలి, వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని, అలాగే గ్రామ స్థాయిలో ఆశాలు ఏ ఎన్ ఎమ్ లు,మండల స్థాయిలో సూపర్వైజర్, మెడికల్ ఆఫీసర్ రాపిడ్ రెస్పాన్స్ టీమ్ గా ఏర్పడి, ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, మండల స్థాయిలో కమిటీ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో కమిటీ చైర్ పర్సన్ గా తహసీల్దార్ మెంబర్ కన్వీనర్ గా మెడికల్ ఆఫీసర్ కమిటీ మెంబర్ గా సబ్ ఇన్స్పెక్టర్ ఇతర హెల్త్ స్టాఫ్ ఉంటారు. దురదృష్టవశాత్తు వడదెబ్బ వలన ఎవరైనా చనిపోతే ఈ కమిటీ కి తెలియచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ మహబూబ్ అలీ, ఎంపిడివో రామారావు,సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సి ఎంపివో యాకయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత పంచాయితీ సెక్రటరీ లు, హెల్త్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు



# దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి, ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య కురుమ 97వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చరు, ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోడూరు అశోక్ కురుమ,ఉపాధ్యక్షులు బర్ల నరసింహ కురుమ, సలహాదారులు నీళ్ల జంగయ్య కురుమ,చెరుకుపల్లి సత్తయ్య కురుమ,తదితరులు పాల్గొన్నారు

# చల్లా వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటు

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

సిపిఐ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. కోమట్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశ్వర్లు మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి కోమట్ల గూడెం గ్రామంలో వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, కార్యదర్శి వేముల జానకి రామయ్య, రామిరెడ్డి, బక్కి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా భారతి హెూలీ కేరి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా భారతి కోహ్లీకేరిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులు నియమిం చారు. సంగారెడ్డి సిద్ధిపేట మెదక్ జిల్లాలకు భారతి కోహ్లి కేరిని నియమిస్తూ జీవో జారీ చేశారు వీరు వేసవిలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమస్యలు ఏర్పడితే పరిష్కారం మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు.

# పిఓ,ఏ పిఓ శిక్షణ కేంద్రాల పరిశీలనా

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా కలెక్టర్ బుధవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే పిఓ,ఏపీఓ సిబ్బందికి శిక్షణ కోసం ఏర్పాటుచేసిన శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. మెదక్ నియోజక వర్గానికి సంబంధించి మెదక్ పట్టణంలోని తారక రామా నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పి ఓ, ఏపీవో, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి, తీవ్రమైన ఎండల నేపాధ్యంలో జిల్లాలో హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు జరిగిందని ప్రత్యేకంగా 24 గంటల పాటు పనిచేసేలా హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు, ఎవరైనా వడదెబ్బకు గురి అయిన ఎండకు అపస్మారక స్థితి చేరుకున్న సమాచారాన్ని జిల్లా కేంద్రంలోని 9676621992 నెంబర్ కు తెలియజేస్తే తక్షణమే అందుబాటులో ఉన్న అంబులెన్స్ తో పాటు చికిత్సలు అందిస్తామని జిల్లా వైద్యాధి కారిని నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల సన్నాహక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామం లో మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఎంపీ నామ నాగేశ్వరరావు , రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , ఎంఎల్సీ ,జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , జడ్పీ చైర్మన్, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు , మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు , మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



# బాన్సువాడ బిజెపి సీనియర్ నాయకుల అసత్యపు ఆరోపణ

**ఖండించిన అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ బిజెపి సీనియర్ నాయకుల అసత్యపు ఆరోపణలను ఖండించిన బాన్సువాడ నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గురుకుట్ల శ్రీనివాస్ గుప్తా. మా భారతీయ జనతా పార్టీ సోదరులు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. అందులో వాళ్ళు ప్రస్తావిచ్చిన విషయాలు ఫేక్ సర్టిఫికెట్ల తోటి ఈ పదవులు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. వాళ్లకి తెలియజేయడమేమిటంటే కార్యకర్తలను అయోమయంలో పడేయకండి. నాకచ్చిన పదవి రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ,జిల్లా అధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి, అందరి ఒపీనియన్ తీసుకొని ఇవ్వడం జరిగింది. పార్టీలో సంస్థాగత పదవుల మార్పులు చేర్పులు సహజం. అందులో భాగంగానే మండల అధ్యక్షులను, అసెంబ్లీ కన్వీనర్, కోకన్వీనర్లను కొత్తగా నియమించడం జరిగింది. విడ్డూరం ఏందంటే ఈరోజు ఎవరైతే ప్రెస్ మీట్ పెట్టారు వారి ఎదురుగానే నియామక పత్రాన్ని తీసుకోవడం జరిగింది. తీసుకొని కూడా 17 రోజులు అయితుంది .అన్ని మండలాలలో కమిటీలు, కార్యవర్గాలు, బూత్ కమిటీలు, మండల కమిటీలు, వేసుకుంటూ పార్లమెంట్ అభ్యర్థి తో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ విషయాలు అన్నీ కూడా ఈరోజు ఎవరైతే ప్రెస్ మీట్ పెట్టారో వారికి తెలుసు, కానీ జీర్ణించుకోలేక తప్పుడు ప్రెస్ మీట్ లు పెట్టడం, కార్యకర్తలను తప్పుదోవ పట్టించడం చాలా సిగ్గుచేటు. మీరు కష్టపడ్డారు, మీ కష్టం తగ్గ పదవులు కూడా వస్తాయని అనుకుంటున్నాను. పదవులు శాశ్వతం కాదు. మానవత్వము మంచితనమే శాశ్వతము. దీన్ని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు కొనసాగించాలి. మాకు పదవుల వద్దంటూనే పదవుల వచ్చిన వారిని అసహ్యించుకోవడం ఎంత వరకు సమంజసం. మీరంటున్నారు కదా కార్యకర్తల గా కొనసాగుతామని, మరి ఇచ్చిన పదవులను తప్పుపట్టడం ఎంతవరకు సమంజసము మీ విజ్ఞతకే వదిలేస్తున్నా అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ గుడు గుంట్ల శ్రీనివాస్ కోకన్వీనర్ కాపుగండ్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పైడిమల నారాయణ, సెక్రెటరీ పయ్యాల శంకర్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మారెడ్డి, అధ్యక్షులు సాయిబాబా, రుద్రూర్ అధ్యక్షులు హరిబాబు, కోటగిరి అధ్యక్షులు నవీన్, చందురు అధ్యక్షులు విటల్, కొత్త అధ్యక్షులు ప్రకాష్ పటేల్, అద్యక్షులు అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీలు, మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్రీ ఇన్చార్యులు, తదితరులు, పాల్గొన్నారు .

# పెళ్ళికి హాజరైన పోతినేని

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు బుల్లికొండ యాదయ్య కుమారుడు నాగరాజు వివాహం హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని సుదర్శన, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సీనియర్ నాయకులు జానకి రాములు మునుకుంట్ల సుబ్బారావు ,తోటకూరి వెంకట నరసయ్య, గ్రామ శాఖ సభ్యులు కొండలరావు , యారదేశి గోపాల్ రావు బైరామయ్య తురక వెంకన్న పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-04-2024


# ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఏపీఎం పొడేటి సోమనరసయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం పొడేటి సోమనరసయ్య అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని అన్నారం, సంగెం, కొత్తగూడెం, మచ్చతండ, సూర్యతండ, బండరామారంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2203, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2183 రేటును నిర్ణయించిందనాన్రు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓపీఎంఎస్ చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి గిరిబాబు, నర్సింగు, నర్మద, మడ్డి కృష్ణమూర్తి ఉప్పునూతల జయచంద్ర రెడ్డి, గడ్డం శివ, కొల్లూరు నరసయ్య, ఉప్పుల ఉప్పులయ్య, బయ్యలింగస్వామి, రేగటి వెంకన్న, కొల్లూరు లింగస్వామి, ఆకారపు ముత్తిలింగం, వెంకన్న, రేగటి పూలమ్మ, సంఘబంధం మిత్రులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ లో ఈసారి కాంగ్రెస్ గెలిచి తీరాలి

**మెదక్ నియోజకవర్గం పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించి మెదక్ స్థానం కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమని.. నేతలంతా కష్టపడి పనిచేసి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని బీజేపీ పరిస్థితి అంతంత మాత్రంగా ఉందని అన్నారు.

# బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి వాహనం తనిఖీ..

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా తుర్కపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వెంకట్రామిరెడ్డి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. పోలీసుల తనిఖీలకు పూర్తి స్థాయిలో వెంకట్రామిరెడ్డి సహకరించారు.

# మెదక్ జిల్లా ఎస్బి ఆర్గానిక్ పరిశ్రమలో పేలిన రియాక్టర్

**భారీ అగ్ని ప్రమాదం ఒకరు మృతి**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లాలో బుధవారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పరిశ్రమ డైరెక్టర్ రవి మృతి చెందగా, పలువురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# స్కూల్ ఫీజులకు సరికొత్త భాష్యం చెబుతున్న హయత్‌నగర్ భాష్యం బబుల్స్...

- టాయిలెట్స్‌కు వెళ్తారు అంటూ విద్యార్థులకు మంచినీరు దూరం..
- 2024 -2025 విద్యా సంవత్సరం ఫీజుల్లో 25 శాతం ముందుగానే చెల్లించాలంటూ మెసేజ్‌లు..
- సీబీఎస్ఈ పేరుతో తరగతులు నిర్వహణ..
- స్కూల్ గ్రౌండ్ అభివృద్ధికంటూ ప్రతి విద్యార్థి వద్ద రూ.4 వేల వసూలు..
- సకాలంలో ఫీజులు చెల్లించడం లేదంటూ విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు
- ఫీజులు తగ్గించాలంటూ ఆందోళనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు
- పోటీగా మీ వల్లే మాకు జీతాలు ఇవ్వలేదంటూ పోటీగా ధర్నా చేయించిన స్కూల్ యాజమాన్యం..
- ప్రతి ఏటా పదివేల రూపాయల ఫీజు పెంపు
- హ్రాయత్ నగర్ భాష్యం బబుల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి స్కూల్ ఫీజులపై సరికొత్త భాష్యం చెబుతున్నారు హయత్ నగర్ లెక్చరర్స్ కాలనీ బ్రాంచ్ భాష్యం బబుల్స్ స్కూల్ యాజమాన్యం. భాష్యం బబుల్స్ స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ తమను ఆర్థికంగా దెబ్బతీస్తూ ఫీజుల పేరుతో తమ పిల్లలను మానసిక క్షోభకు చేస్తున్నారంటూ బుధవారం హయత్ నగర్ లెక్చరర్స్ కాలనీ లోగల భాష్యం బబుల్స్ స్కూల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం వచ్చే విద్యా సంవత్సరానికి గాను ముందుగానే ఏప్రిల్ 5 లోపు ఫీజుల్లో 25 శాతం చెల్లించాలంటూ మొబైల్ కు మెసేజ్ లు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం స్కూల్ ఫీజు పదివేల రూపాయలు పెంచడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. సకాలంలో స్కూల్ ఫీజులు చెల్లించలేదంటూ తమ పిల్లలను పరీక్షలకు అనుమతించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్లో సమస్యలు తమ పిల్లలు మా దృష్టికి తీసుకు వస్తే వెళ్లి స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే తమ పిల్లలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి చేస్తామంటూ ప్రతి విద్యార్థి వద్ద రూ.4 వేల చొప్పున 28 లక్షల రూపాయలు వసూలు చేసినట్లుగా వారు ఆరోపించారు. ఏడవ తరగతి చదువుతన్న తమ పిల్లాడికి రూ.75 వేల ఫీజు వసూలు చేస్తున్నట్లు వారు తెలిపారు. వేసవికాలంలో ఒంటిపూట బడులకు వెళ్లే విద్యార్థులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలంటూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నిబంధనలను తుంగలో తొక్కి మంచినీరు ఎక్కువగా తాగితే ఎక్కువ సార్లు టాయిలెట్ కు వెళ్తారు అంటూ మంచినీళ్లు తాగొద్దంటూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. భాష్యం బబుల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ దురుసు ప్రవర్తనతో విసుగు చెందామని తక్షణమే ఆమెను మార్చాలంటూ వారు డిమాండ్ చేశారు. తాము జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మా మాదిరిగా ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు మోసపోకుండా స్కూల్ చుట్టుపక్కల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామన్నారు.స్కూల్ యాజమాన్యం అధిక ఫీజుల నియంత్రించాలంటూ తాము స్కూల్ ముందు ఆందోళన చేపడితే అందుకు పోటీగా స్కూల్ యాజమాన్యం స్కూల్ సిబ్బందిని విద్యార్థుల తల్లిదండ్రులు సకాలంలో స్కూల్ ఫీజులు చెల్లించనందువల్లే తాము జీతాలు ఇవ్వడం లేదంటూ స్కూల్ సిబ్బందితో వారికి పోటీగా ధర్నా చేయించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలని ప్రభుత్వానిబంధనలనుభాష్యం బబుల్స్ స్కూల్ తుంగలో తొక్కుతుందన్నారు. ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యం తమ వైఖరి మార్చుకొని స్కూల్ ఫీజులు తగ్గించాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరించారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి హిర్యానాయక్ ను టైమ్స్ ఆఫ్ వార్త ఎల్బీనగర్ ప్రతినిధి వివరణ కోరగా విద్యార్థుల ఫీజులకు సంబంధించిన వివరాలను స్కూల్ టీచర్లకు అందిస్తున్న వేతనాలు ఇతర వివరాలను తనకు అందజేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.స్కూల్ యాజమాన్యం తప్పు ఉన్నట్లుగా తేలితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్న భాష్యం బబుల్స్ స్కూల్ యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారో లేక చూసి చూడనట్లుగా వ్యవహరిస్తారో వేచి చూడాలి మరి.

# టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం రెండు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**విరిగిపోయిన 10 స్తంభాలు.. మూడు ట్రాన్స్ఫారాలు ధ్వంసం**




టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా రామయంపేట మండలం తోనిగండ్ల శివారులోని రోడ్డు మరు మత పనుల్లో ఒక టిప్పర్ లారీ డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడపడం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో పది విద్యుత్ స్తంభాలు విరిగిపోగా మూడు విద్యుత్ ట్రాన్స్ఫారాలు ధ్వంసం అయ్యాయి దీంతో రెండు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది గ్రామానికి చేరుకున్న విద్యుత్ శాఖ డిఇ రాజేందర్, ఏఈ పెంటే నాయక్, విద్యుత్ సిబ్బంది తదితరులు పనులను వేగవంతం చేస్తున్నారు

# రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రితంనీ కలిసి అభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం, గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన, తుంగతుర్తి మండల ముఖ్య నాయకులు,ఈకార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న ,అన్నారం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్ ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము జోహార్ , ఎస్సీ,సెల్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తప్పేట్ల శంకర్ ,ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్ ,ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరశురామ్ ,మండల నాయకులు మిరియాల నాగన్న ,కలకొట్ల మల్లేష్ ,పోలేపాక రవి,సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు,

# పద్మశాలి చేనేత కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించాలి

**విడెం సాయి కిషోర్ జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు,విడం సాయి కిషోర్,పద్మశాలీలకు గత ప్రభుత్వంలో అందినటువంటి చేనేత మిత్ర పథకం చేనేతకు చేయుత పథకం ద్వారా మగ్గం కలిగిన ప్రతి ఒక్క చేనేత కార్మికునికి తన యొక్క ఖాతాలో నులు సబ్సిడీ కింద రూ.3000లు జమ చేసేది ఇందులో నేత కార్మికునికి రూ.2000 అతని చేతి కింద ఉన్న 2 ఇద్దరు సహాయకులకు రూ.500 చొప్పున గత ప్రభుత్వం అందించేది. త్రిబుల్ స్కీం ద్వారా కార్మికుల రూ.2000 కట్టినట్లయితే రూ.4000,నాలుగు వేల రూపాయలు జమచేసి మొత్తం సొమ్మును కార్మికునికి అందించేది. పద్మశాలీలకు చేనేత బంధు పథకం ద్వారా మరణించిన చేనేత కార్మికునికి 5,00,000లు,అందించేది తెలంగాణలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఈ పథకాలన్నీటిని కులవ సాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు,చేనేత కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు.

# తిరుమలగిరి శాంభవి గోల్డ్ షాప్‌లో బంగారం

## దొంగిలించిన ఇద్దరు గుర్తుతెలియని మహిళలు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

03న తల్లోజు ప్రదీప్ ఫిర్యాదు ఏమనగా తొర్రూరు రోడ్డు లో ఉన్న శ్యంభవి గోల్డ్ షాప్ నందు 2నరోజు సాయంత్రం ఇద్దరు గుర్తు తెలియని మహిళలు షాప్కు వచ్చి షాపులో బంగారు చెవి దిద్దులు, కమ్మలు, నాలుగు జతలు వాటి విలువ 1,40,000 /- దొంగిలించినారు. అట్టి విషయంపై ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన తిరుమలగిరి ఎస్సై.

# అంబెంలో వ్యక్తి అదృశ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలం అంబెం గ్రామానికి చెందిన ఓవ్యక్తి మంగళవారం సాయంత్రం నుండి కనబడడం లేదని కుటుంబికులు ఎడపల్లి పోలీసులకు బుధవారం పిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. అంబెం గ్రామానికి చెందిన ఎడ్ల పెద్ద అబ్బయ్య అనే 83సంవత్సరాల వ్యక్తి మంగళవారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లాడని బుదవారం వరకు ఇంటికి తిరిగి రాలేదు.దీంతో పెద్ద అబ్బయ్య కొడుకు ఎడ్ల లక్ష్మణ్ బుధవారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేసారు.మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-04-2024
8

## ముస్లిం సోదరులు అత్యంత పవిత్ర రంజాన్ నియమాలతో జరుపుకోవడం అభినందనీయం

**ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ముస్లిం సోదరులు అత్యంత కఠిన నియమ నిబంధనలతో పవిత్ర రంజాన్ జరుపుకోవడం అభినందనీయమని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. వాజిద్ భాష ఆధ్వర్యంలో అల్లాపూర్ ఎస్ఫి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డితో కలిసి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీకఅని నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షతో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేయడం రంజాన్ మాసం గొప్పదనం అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సేరి సతీష్ రెడ్డి, రేష్మ, స్థానిక ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా కూకట్ పల్లి జనసేన ఆఫీస్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ని పురస్కరించుకొని కేపీహెచ్ బి 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3 న, మరాఠా యోధుడు రాజు యుద్ధభూమిలో శౌర్యసాహసాలకు గుర్తుగా జరుపుకుంటారు. అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నైపుణ్యం కలిగిన నాయకుడు మరియు వీర యోధుడు. అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు, రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడు అని ,అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తరచుగా "పర్వత ఎలుక" అని పిలుస్తారు అని అన్నారు.శివాజీ మహారాజ్‌కి రామాయణం, మహాభారతం గురించి తెలుసు ఆసక్తిగల పాఠకుడు, అతను ఎటువంటి అధికారిక పాఠశాల విద్యకు హాజరు కాలేదు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , కలిగినేడి ప్రసాద్ , షణ్ముఖ , పసుపులేటి ప్రసాద్ , అన్నపరెడ్డి వెంకటస్వామి , పులగం సుబ్బు , రామరాజు , దామోదర్ , మధుసూదన్ రెడ్డి , ఎర్ర రఘు , నాగబాబు , దుర్గా ప్రసాద్ , సురేష్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు....

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి, గంగా జమున తహజీబ్‌కు వేదికగా నిలిచింది : జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని మాదాపూర్ డివిజన్ ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనార్టీ శాఖల ప్రధాన సలహాదారులు జనాబ్ ముహమ్మద్ షబ్బీర్ అలీ, చేవెళ్ల ఎంపీ .డాక్టర్.జి.రంజిత్‌రెడ్డి ,ఎంబీసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ హాజరయ్యారు.. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఖర్జూరా పండ్లను తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం నేతలంతా కలిసి సహపంక్తిలో వారితో కలిసి భోజనం స్వీకరించారు. ఈ సంధర్భంగా ముఖ్యఅతిధులు మాట్లాడుతూ.. 40 రోజుల పాటు అతి పవిత్రమైన ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకోడం అభినందనీయం అని అన్నారు. ఇఫ్తార్ విందుల ఏర్పాటు వల్ల మత సామరస్యం పెంపొందడం తో పాటు దైవ చింతన, ప్రార్థనల పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నేడు మత సామరస్యానికి, గంగా జమున తహజీబ్‌కు వేదికగా నిలిచిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తోందని, ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్నట్లు చెప్పారు. లౌకికవాదాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ వంద రోజుల పాలన..

# హామీల అమలుపై చర్చకు సిద్ధమా? సవాల్‌ను స్వీకరిస్తారా

- సీఎం మెడలో పేగులు వేసుకోవడం కాదు..
- మానవ బాంబులుగా మారడం కాదు..
- ఫేక్ వార్తలను ప్రచారం చేసుకుంటూ పరిపాలించడం కాదు.. రాష్ట్ర ప్రజలకు కావాల్సింది మానవీయ పాలన..
- సిఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న.. అధికారంలో ఉన్న గాలి వార్తలతో ప్రచారం..
- మాజీ సిఎం కేసీఆర్ పాలం బాట పట్టగానే కాళేశ్వరం, మల్లన్న సాగర్, నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ కు నీళ్లు ఎలా వదిలారు?
- స్వార్ధపరులే పార్టీలు మారుతుంటారు.. వారికి ప్రజలే బుద్ధి చెప్తారు
- కాంగ్రెస్‌కి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెప్తారు
- దేవుళ్లను రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపి
- మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న.. అధికారంలో ఉన్న ఆయన మాట్లాడుతున్నవన్నీ కాలి మాటలే? అమలకులో నోచుకోని గ్యారంటీ పథకాలతో ప్రజలకు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల సంక్షేమాన్ని, పాలనను మరిచారని, టీవీలలో, సోషల్ మీడియాలలో ఫేక్ వార్తలను ప్రచారం చేసుకుంటూ పాలన సాగిస్తున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నిశ్చితంగా విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఆయన ఆవేశపూరితంగా మాట్లాడుతూ మెడలో పేగులు వేసుకుంటామని, మానవ బాంబులను సృష్టిస్తామని అనడం ఆయన అహంకారానికి నిదర్శమని హరీష్ రావు విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చి రాష్ట్రంలో మనవీయ పరిపాలన అందించి ప్రజల మనలను పొందాలని ఆయన కోరారు. అదికాక మృతి చెందిన అన్నదా తలు, ఆటో రిక్షా కార్మికుల కుటుంబాలకు పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని హరీష్ రావు హితవుపలికారు.రెండు లక్షల రుణమాఫీ, రైతుల పండించిన వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్, అన్ని వర్గాల వారికి మంజూరు చేయాల్సిన పెన్షన్, పదివేల రూపాయల రైతుబంధు, మహిళలకు తులం బంగారం, రూ.400ల నిరుద్యోగ భృతి, విద్యార్థులకు 5 లక్షల బ్యాంక్ క్రెడిట్ కార్డు, అందించకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని హరీష్ రావు నిలదీశారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మోసం చేస్తుందని హరీష్ రావు ఆవేశపూరితంగా వెల్లడించిన తన ఉపన్యాసంలో వివరించారు. మహాలక్ష్మి పథకం పేరుతో రాష్ట్ర మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీకి నమ్మకద్రోహం చేసిన దానం నాగేందర్ సునీత మహేందర్ రెడ్డి కడియం శ్రీహరి రంజిత్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీలో చేరినారని, వారికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చిందని, వారందరూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి అంచున ఉన్నారని అటువంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హరీష్ రావు కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో ప్రకటించిన హామీలను ప్రజలు నమ్మి స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారికి జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.2014లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఉద్యమ పార్టీ అయిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నారు అదే స్ఫూర్తితో పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి వారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కరువు తాండవిస్తుందని మతం పేరుతో భారతీయ జనతా పార్టీ ప్రజలను విడదీసి లబ్ధి పొందాలని చూస్తుందని ఆయన విమర్శించారు. శ్రీరామచంద్రుడు అన్ని వర్గాల వారికి భగవంతుడని, భారతీయ జనతా పార్టీ దేవుడి పేరుతో పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందని, వారి 10 సంవత్సరాల పాలనలో దేశ ప్రజలకు వారు చేసింది ఏంటో వివరించి ఓట్లు అడగాలని ఆయన డిమాండ్ చేశారు.

### రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్


భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి గతంలో రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసినందుకు పార్టీ నుండి అధిష్టాన డిస్మిస్ చేసిందని, అనంతరం ఆయన వైఎస్ఆర్ సిపి, ఇతర పార్టీ తోపాటు,తెలుగుదేశం పార్టీ, తదనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఘనచరిత్ర అతనికి ఉందని, అటువంటి వ్యక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

### కడియం శ్రీహరి వెన్నుపోటు దారుడు

బి ఆర్ ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి వెన్ను పోటుదారుడని జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఎన్టీఆర్ ను వెన్ను పోటు పొడిచాడని, అనంతరం చంద్రబాబు నాయుడు కు, తదనంతరం కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరినాడని ఆయన ఆరోపించారు. దమ్ము ధైర్యం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి, టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఎన్నికలబర్లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆయన హీరో పలికారు. కడియం శ్రీహరి చీడపురుగని, ప్రజలే బుద్ధి చెప్పబోతున్నారన్నారు. ఈ కార్యక్రమం బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు సంచల రామకృష్ణారెడ్డి అధ్యక్షుడు నిర్వహించబడగా, మాజీ ఎమ్మెల్యేలు పైల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గోదారి కిషోర్, ఎమ్మెల్సీ మల్లేష్, కన్నె ప్రభాకర్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మాచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి లోని ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో బుధవారం జరిగిన మూసాపేట్ వాస్తవ్యులు బెజవాడ వెంకట రాము - సాయి కుమారి కుమారుడు, టీం వీఆర్ఆర్ సభ్యుడు గ్రీష్మంత్ - రిద్ధి వివాహ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వంశీ నేత, దినేష్, ఈశ్వర్, చైతన్య, సాయి గౌడ్, లోకేష్, అఖిల్, రాజు, హేమంత్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తారెత్తిస్తున్న మండుటెండలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఏప్రిల్ మొద టి వారంలోనే ఎండలు మండు వేసవిని తలపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పగటి ఉ ష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నా యి. వడగాడ్పుల తీవ్రత పెరిగింది. మరో నా లుగు రోజల పాటు ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతవారణ శాఖ అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 3గంటల వరకూ చిన్న పిల్లలు , వృద్ధులు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచిస్తున్నారు. వ్యవసాయరంగంలో ప్రత్యేకించి ఆరుబయట పంట పొలాల్లో పనిచేసే రైతులు, రైతు కూలీ లు తగిన జాగ్రత్తలు తీసుకోవలని హెచ్చరిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు వేడిగాలుల కారణంగా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, వ్యవసాయ పనులు ఉదయం 11లోపు ముగించాలని, తిరిగి సాయంత్రం మూడుతర్వాత కొనసాగించుకోవచ్చని సూచిస్తున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా నిడమనూర్‌లో అ త్యధికంగా 43.5డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైం ది. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన వాతవరణం నెలకొంది. టీక్యాతాండా, ధరూర్‌లో 43.4, పెబ్బేర్‌లో 43.3, నాంపల్లిలో 43.2, కొరటపల్లి, బుగ్గబావిగూడ, తిరుమలగిరి కేంద్రాల్లో 43.1,వడ్డేపల్లిలో 43,కోనైపల్లి ,ఇబ్రహింపట్నం, 42.9డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఘనంగా సిటీ మోడల్ హై స్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని సిటీ మోడల్ హై స్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం సిటీ మోడల్ హై స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సిటీ మోడల్ హై స్కూల్ చైర్మన్ పి. ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ప్రముఖ సినీ నటులు సుమన్, రంగారెడ్డి జిల్లా మేజిస్ట్రేట్ పి. ఆంజనేయులు ముఖ్య అతిధులుగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ నటులు సుమన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రి తమ పిల్లలతో రోజుల్లో కొంత సమయం కేటాయించి గడపాలన్నారు. సినిమాలు మార్షల్ ఆర్ట్స్ వంటి ముఖ్యమైన పనులు లేని సమయంలో తాను తన పిల్లలతో గడుపుతాను అన్నారు. నవ మాసాలు మోసి కనిపించిన తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. చదువుతో విజ్ఞానం తెలివితేటలు పెంపొందించుకోవడంతో పాటు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం సిటీ మోడల్ హై స్కూల్ విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.విద్యుత్ శాఖ అధికారి జి. నర్సింగ్ రావు,భాజాప సీనియర్ నాయకులు బండారి భాస్కర్, సిటీ మోడల్ హై స్కూల్ డైరెక్టర్ పి.అనురాధ, ప్రత్యూష. సిటీ మోడల్ హై స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట్,ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా నాయకులు పారంద మహేష్,సిటీ మోడల్ హై స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 04-04-2024


## గజ్వేల్ నియోకవర్గ కో ఆర్డినేటర్‌గా పోత్నక్ ప్రమోద్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



రానున్న లోక్ సభ ఎన్నికలకు సంబంధించి మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతిష్టాత్మక గజ్వేల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా పిసిసి ప్రధాన కార్య దర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్‌ని పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నియమిస్తూ పి సిసి కార్య నిర్వహక అధ్యక్షులు ఎం.ఎల్.సి, శ్రీ బి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పజెప్పిన పార్టీ అధిష్ఠానానికి క్రతజ్ఞతలు తెలియజేసి మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు కు తీవ్రంగా కృషి చేస్తానని పార్లమెంటు ఎన్నికల లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ కి 16 సీట్లు గ్యారంటీ అని అన్నారు.పార్లమెంటు ఎన్నికల తర్వాత బి ఆర్ ఎస్ కనుమరుగై పోతుందన్నారు.

### తుంగతుర్తి మండల మంచ్య తండాలో అంగన్వాడి కేంద్రంలో

# పిల్లలు టీచర్, లేకుండా ఆయా ఒక్కతే?

**ప్రతి రోజు పిల్లల మెను టీచర్ ఆయా స్వాహా**

**పట్టించుకోని మండల అధికారులు**

**తక్షణమే అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలి గ్రామస్తులు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి మండల పరిధిలోని సూర్య నాయక్ తండ పక్కనే ఉన్న మంచియ తండ అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు అనగా బుధవారం ఉదయం 10 గంటల వరకు పాఠశాలలో పిల్లలు లేకపోవడం ఆ పాఠశాల టీచర్ అమ్మ కూడా లేకపోవడంతో గ్రామస్తులు అవాక్కయ్యారు. ఇది ఏమిటని అడగడంతో ఆ పాఠశాలలో ఉన్న ఆయా మండలంలో మీటింగ్ వెళ్లిందని చెప్పడంతో మండలంలోని సిడిపి కేంద్రం వద్ద టీడీపీ మేడం ఈరోజు మండలంలో ఏమన్నా మీటింగ్ ఉన్నదా లేదా అని అడగగా ఏమీ లేదని తెలపడం జరిగింది దీనితో వ్యవహారం అంతా ఇలా పాఠశాలకు రాకుండా పిల్లలకు చదువు చెప్పక పోవ డమే కాకుండా వారికి మధ్యాహ్న భోజనం కూడా అల్పాహారం పండ్లు స్నాక్స్ అలాంటివి కూడా ఏమీ లేకుండా గదిలో కనిపిస్తున్నాయి ఈ పిల్లలకు రోజు ఒక గుడ్డును కూడా ఉడకపెట్టి ఇచ్చే విషయం ఉన్నది అయినప్పటికీ విద్యార్థులు కనిపించకపోవడం ఈ విషయాన్ని సిడిపిఓ గారికి గ్రామస్తులు పలువురు ఫోన్ చేసి అడగగా అంగన్వాడి కేంద్రాలు తెరిచే ఉన్నాయని ఈరోజు ఏమి మీటింగ్ లేదని పాఠశాలలో టీచర్ రాకపోవడం ఆమె సంజాయిస్ ఇచ్చారు ఇలా ఎన్ని రోజులు జరుగుతుందోనని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అంగన్వాడీ టీచర్ పై చర్యలు చేపట్టాలని పిల్లలకు సౌకర్యాలు కల్పించి ప్రతిరోజు ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా ఒక గుడ్డును ఆహారాన్ని వాళ్లకు ఇచ్చే సౌకర్యాలను కల్పించాలని ఇలా పాఠశాలలు తీయకుండా కూడా తీసినట్లుగా అన్ని కా చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వణికిన తైవాన్



తైవాన్ ద్వీపాన్ని బుధవారం భారీ భూకంపం కుదిపేసింది. అనేక భవనాలు నేల కూలాయి. దీంతో ప్రజలు భయంతో పరుగులు తీశారు. భూకంపం ధాటికి ఏకంగా ఫ్లైఓవర్ , వంతెనలే ఊగిపోయాయి. రాజధాని తైపీలో బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. ఓ ఫ్లైఓవర్ కొన్ని నిమిషాల పాటు కంపించింది. దానిపై ఉన్న వాహనదారులు భయంతో ఎక్కడికక్కడే ఆగిపోయారు. మరోచోట మెట్రో బ్రిడ్జి ఊగింది. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తైవాన్ ద్వీపం మొత్తం భూకంప ప్రభావం కనిపించింది.స్థానిక కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.4గా నమోదైంది. భూకంప కేంద్రం 15.9 కిమీ లోతున ఉన్నట్టు గుర్తించారు. గత పాతికేళ్లలో ఇదే పెద్ద భూకంపమని అధికారులు చెబుతున్నారు. ఇంతవరకు అందిన సమాచారం ప్రకారం తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవగా, దాదాపు 800 మంది గాయపడ్డారు. మరో 50 మంది ఆచూకీ తెలియడం లేదు. భూ ప్రకంపనలకు దగ్గరలో తూర్పు కౌంటీ హుయాలియెన్‌లో భవనాలు ఊగిసలాడాయి. ప్రజలు పనుల కోసం, మరికొందరు స్కూళ్లకు వెళ్తున్న సమయంలో ఈ ప్రకంపనలు సంభవించాయి. దీంతో దక్షిణ జపాన్, ఫిలిప్పైన్స్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తరువాత ఉపసంహరించుకున్నారు. భవనాల్లో ఉన్న వారిని బయటకు నిచ్చెనల ద్వారా కిందకు దింపుతున్నారు. తైపీలో రవాణా సర్వీసులు కొన్ని పునరుద్ధరించినప్పటికీ సబ్‌వే సిస్టమ్ మూసివేశారు. హుయాలియెన్ నగరానికి సమీపంలో సొరంగ మార్గాల్లో ఇరుక్కున్నవారిని నిదానంగా బయటకు తీసుకువస్తున్నామని ఫైర్ అథారిటీస్ చెప్పారు.

నేషనల్ పార్కు లోని హెటల్‌కు వెళ్తున్న నాలుగు మినీ బస్సుల్లోని 50 మంది ప్రయాణికులతో సంబంధాలు తెగిపోయాయి. ఆ ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న రైలు మార్గాన్ని గురువారం తిరిగి తెరుస్తారని తైవాన్ అధ్యక్షునిగా ఎన్నికైన లై చింగ్ తె చెప్పారు. ప్రధాన విమానాశ్రయంలో ఆరు ఎఫ్ 16 ఫైటర్ జెట్స్ స్వల్పంగా దెబ్బతిన్నాయని తైవాన్ ఎయిర్‌ఫోర్స్ వర్గాలు వెల్లడించాయి. తైవాన్ రైళ్లు తనిఖీల వల్ల ఆలస్యమైనా ఎలాంటి నష్టం జరగలేదని, ప్రయాణికులు క్షేమంగా ఉన్నారని, తైవాన్ హైస్పీడ్ రైల్ ఆపరేటర్ చెప్పారు. భూకంపం తరువాత చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

### సునామీ హెచ్చరికలు

తైవాన్ భూకంపంతో జపాన్ సహా ఫిలిప్పైన్ తదితర దేశాల్లోని తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. జపాన్ లోని దీవులకు సుమారు 3 కిమీ మేర సముద్ర అలలు ఎగసిపడి సునామీ వచ్చే అవకాశం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. దాదాపు 30 నిమిషాల తరువాత సునామీ మొదటి అల ఇప్పటికే దక్షిణ దీవులైన మియాకో, యాయామా, దీవుల తీరాలను తాకినట్టు జపాన్ పేర్కొంది. జపాన్ వాతావరణ సంస్థ భూకంప తీవ్రత 7.7 గా ఉందని పేర్కొంది. ఒకినావా దక్షిణ ప్రాంతంలో సునామీ అలలు తాకిడి స్వల్పంగా కనిపించిందని వివరించింది. ఫిలిప్పైన్స్‌లో అనేక ప్రావిన్స్‌ల్లో కోస్తా తీర వాసులకు హెచ్చరికలు జారీ చేశారు. చైనాలో ఆగ్నేయ పుజియన్ ప్రావిన్స్‌లో ప్రకంపనలు కనిపించాయని, షాంగైలో కూడా భూప్రకంపనల ప్రభావం కనిపించిందని చైనాపేర్కొంది. 1999లో తైవాన్‌లో 7.6 తీవ్రతతో భూకంపం సంభవించి దాదాపు 2400 మంది ప్రాణాలు కోల్పోయారు. 50,000 భవనాలు ధ్వంసం అయ్యాయి.

# కస్టడీకి రాధాకిషన్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మా రిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. విచారణను వేగవంతం చేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఇప్పటివరకు కేవలం పోలీసు అధికారులపై ఫోకస్ చే సిన ప్రత్యేక వి చారణ బృందం (సిట్) త్వరలోనే రాజకీయ నాయకుల వెంట పడబోతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి మాజీ డిఎస్పీ ప్రణీత్ రావు, అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తి రుపతన్న, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులను హైదరాబా ద్ పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. అయితే తమ వాంగ్మూలం లో బిఆర్ఎస్ ముఖ్య నేతలు చెబితేనే ప్రత్యర్థుల ఫోన్లు టాప్ చేశామని చెబుతున్నారు. ఇదే సమయంలో పలువురు రాజకీయ నేతలు తమ ఫోన్లను టాప్ చేశారంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. దీంతో ఈ కేసులో అసలు సూత్రధారులను కనిపెట్టే దిశగా పోలీసుల చర్యలు ముమ్మరమయ్యాయి.ఇదిలా ఉండగా,ఈ కేసులో ఎ4గా చేర్చినటు వంటి టా స్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు కస్టడీ కోరుతూ, పోలీసులు వేసిన పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారించింది. రాధాకిషన్‌రావుకు ఏడు రోజుల పోలీసు కస్టడీకి అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గురువారం నుంచి ఏడు రోజుల పాటు రాధాకిషన్‌రావును పోలీసులు ప్రశ్నించనున్నారు. రాధాకిషన్ రావు బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. బుధవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో రాధకిషన్‌పై సుదర్శన్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. గతంలో తనను బెదిరించి తన కూతురు పేరు మీదున్న అపార్ట్మెంట్ లోని ఓ ఫ్లాట్‌ను రాధాకిషన్ రావుబలవంతంగా రాయించుకున్నడని సుదర్శన్ తన ఫిర్యాదులో తెలిపారు. సుదర్శన్ ఫిర్యాదుపై కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావును నిందితులుగా చేర్చిన విషయం విధితమే. ఇదివరకే రాధాకిషన్ రావును విచారించిన పోలీసులు, పలు కీలక విషయాలు రాబట్టారు. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ఫోన్ ట్యాప్ చేసినట్లు, రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో పేర్కొన్నారు. 2018 ఎన్నికల సమయంలో ప్రణీత్‌రావు ఇచ్చిన సమాచారంతో పలువురు నాయకుల డబ్బు సీజ్ చేసినట్లు వెల్లడించాడు.

## కుర్నాపల్లిలో గాందారి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో ముస్లిం సోదరులకు బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాందారి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో మజీద్ వద్ద ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాయకులు గాంధారి హన్మంత్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...ముస్లిం ప్రజలు ఎంతో పవిత్రంగా కొలిచే రంజాన్ మాసం అత్యంత భక్తి శ్రద్దలతో కొలుస్తారని అన్నారు.గ్రామంలో కూలమతాలకు అతీతంగా రంజాన్ మరియు ఉగాది,ఇతర పండుగలు జరుపుకుంటామని హిందూ ముస్లింలు భాయ్ భాయ్ అంటూ కలిసి మెలిసి ఆనందంగా పండుగలు నిర్వహించుకుంటామని ఆయన తెలిపారు.ముస్లిం మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.రంజాన్ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కాటేపల్లి రాజగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధారి హన్మంత్ రెడ్డి,మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎజాస్, నాయకులు షేక్ అల్తాఫ్,షేక్ అహ్మద్, వై రవీందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ మోబిన్,ఖలీల్, షేక్ చాంద్,అష్మాత్, అజ్జపు రవి,తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్లు ఫ్రీగా ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)..

పెట్టిన దృష్టి వాటర్ ట్యాపింగ్ పెడితే ఈ కష్టాలు ఉండవని విమర్శించారు.

### కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లే

'కేసీఆర్ అంటేనే నీళ్లు, కాంగ్రెస్ వస్తే కన్నీళ్లే మిగులుతాయని ఎన్నికల ప్రచారంలో చెప్పాం. అన్నట్టుగానే ఇప్పుడు ఆ మాటలు నిజయమ్యాయి. రాష్ట్రం మొత్తం దాహంతో కొట్లాడుకునే పరిస్థితి వచ్చింది. మంచినీళ్లు మహాప్రభో అని జనం అడుగుతుంటే.. రేవంత్‌రెడ్డి గొంతు చించుకొని బూతులు తిట్టే పనిలో బిజీగా ఉన్నారు' అని కేటీఆర్ విమర్శించారు.

## తప్పుచేసిన వారిని జైలుకు పంపుతాం

(మొదటి పేజీ తరువాయి)..



ఇదే వేదికపై నుంచి ఈ నెల 6న కాంగ్రెస్ జాతీయ గ్యారంటీలను ప్రకటించనుంది. ఏఐసీసీ ముఖ్యనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ముఖ్య అతిథులుగా హాజరుకానుండటంతో కాంగ్రెస్ పార్టీ ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఐదు లక్షల మందికి తగ్గకుండా సభకు తరలించాలని నిర్ణయించింది. సభలో మహిళలకు పెద్దపీట వేయబోతున్నాం. వారికి ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేస్తున్నాం. సభను విజయవంతం చేసేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం'అని మంత్రులు వివరించారు. ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నేత దేప భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066